నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
శుక్రవారం | 09 ఆగస్టు 2024 | www.navatelangana.com

వివాహాది శుభకార్యాలకు ఆర్టీసీని వినియోగించుకోవాలి

నవతెలంగాణ-జహీరాబాద్



వివాహాది శుభకార్యాలకు ఆర్టీసీ బస్సులను వినియోగించుకుంటే 10% రాయితీని కల్పించడం జరుగుతుందని ఆర్టీసీ డిఎం జాకీర్ హుస్సేన్ తెలిపారు. గురువారం స్థానిక ఆర్టీసీ డిపో నందు కరపత్రాన్ని విడుదల చేసిన అనంతరం జరిగిన కార్యక్రమం ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు వివాహాది శుభకార్యాలకు సురక్షితమైన మరియు సుఖవంతమైన ప్రయాణం కొరకు 10 శాతం రాయితీ, సరసమైన అతి తక్కువ అద్దెతో ఆర్టీసీ బస్సులు పంపిస్తున్నట్లు తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎవరికైనా శుభకార్యాలకు విహారయాత్రలకు బస్సులు అవసరం ఉంటే నేరుగా డిపో కార్యాలయానికి సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో. డిపో సిఐ శ్రీనివాస్ ఆర్టీసీ సిబ్బంది , ప్రయాణికులు పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడి చేసిన సీఐ, ఎస్ఐలను సస్పెండ్ చేయాలి

సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి

నవతెలంగాణ-సంగారెడ్డి



జనగామ న్యాయవాదులు అమృత్ రావు, కవితలపై దాడి చేసిన సీఐ, ఎస్ఐలను సస్పెండ్ చేయాలని సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి కోర్టు ముందు ఆందోళనలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయవాదులు రక్షణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు అంబరీష్, ఆంజనేయులు, విజయ్ కుమార్, లలిత, దర్శన్, కెప్టెన్ ప్రభాకర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రాణాలు పోయినా భూములు ఇవ్వం

- భూసేకరణను అడ్డుకున్న రైతులు
- భారీ పోలీసుల మోహరింపు... రైతుల అక్రమ అరెస్టు
- రోజంతా పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధం
- బలవంతపు భూసేకరణ వెంటనే ఆపాలి : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు





నవతెలంగాణ-కొండాపూర్/సదాశివపేట

తమ ప్రాణాలు పోయినా తమ భూములు ఇవ్వమని ఆర్ఆర్ఆర్ భూసేకరణకు వచ్చిన అధికారులకు రైతులు ఖరాఖండిగా చెప్పేశారు. కొండాపూర్ మండలం గిర్మాపూర్ గ్రామంలో, సదాశివపేట మండలం పెద్దపూర్ గ్రామంలో భూసేకరణ కోసం రెవెన్యూ అధికారులు గురువారం సర్వే చేయడానికి వస్తే సీపీఐ(ఎం) నాయకులు గ్రామ రైతులతో కలిసి అడ్డుకున్నారు. నష్టపరిహారం ఎంత ఇస్తారు అని అధికారులు చెప్పకుండా ఏ విధంగా సర్వేలు చేస్తారని రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. భారీ ఎత్తున పోలీసు బలగాలను మోహరించిన పోలీసులు సీపీఐ(ఎం) నాయకులు, రైతులను అక్కడి నుంచి తరలించేందుకు యత్నించగా, కొద్దిసేపు తోపులాట జరిగింది. రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ, రైతులకు అనుకూలంగా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆందోళన చేస్తున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజుతో పాటు రైతులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ఇంద్రకరణ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ బలవంత భూసేకరణ వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. రైతులకు నష్టపరిహారం ఎంత ఇస్తున్నారో చెప్పకుండా అధికారులు ఇష్టానుసారంగా సర్వేలు చేయడం సరైనది కాదన్నారు. అధికారుల వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు. రెండు పంటలు పండే భూములను బలవంతంగా గుంజుకుంటూ రైతుల నోట్లో మట్టి కొడుతున్నారని విమర్శించారు. భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు ఇష్టం లేకుండా సర్వే ఎలా చేస్తారని ప్రశ్నించారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం మార్కెట్ రేటుకు మూడింతలు అదనంగా నష్టపరిహారం చెల్లించాలన్నారు. భూమికి భూమి ఇవ్వాలని భూములు కోల్పోతున్న ప్రతి రైతు కుటుంబానికి ఒక ప్రభుత్వ ఉద్యోగం, 600 గజాల ఇంటి స్థలం ఇవ్వాలన్నారు. రైతుల అభిప్రాయాలను రాతపూర్వకంగా ఇచ్చినా, అధికారులు ఎలాంటి ఎలాంటి సమాధానం చెప్పకుండా దౌర్జన్యంగా సర్వే చేయడం సరైనది కాదన్నారు. తక్షణమే కలెక్టర్ చొరవ తీసుకొని నష్టపరిహారం ఎంత చెల్లిస్తున్నారో చెప్పాలన్నారు. రైతులకు న్యాయం జరిగే వరకూ రైతుల తరపున పోరాటం చేస్తామన్నారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజయ్య, రైతులు,రమేష్ పట్లోళ్ల, నాగేశ్వర్, అశోక్, సంగమేశ్వర్, కృష్ణుడు, మహేష్, బుషన్, రాము, నాగరాజు, బానుప్రకాష్, మనీష్, రాములు, హరిజన్, పండరి తదితరులు పాల్గొన్నారు.

బుద్ధదేవ్ భట్టాచార్య మృతి పట్ల సీపీఐ(ఎం) సంతాపం

బుద్ధదేవ్ భట్టాచార్య మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీరం మల్లేశం



నవతెలంగాణ-సంగారెడ్డి

సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో మాజీ సభ్యులు, పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య (80) మరణం పట్ల సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కమిటీ సంతాపం ప్రకటించింది. గురువారం సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్‌లో ఆయన చిత్రపటానికి జిల్లా కార్యవర్గ సభ్యులు బీరం మల్లేశం పూల మాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీరం మల్లేశం మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటన్నారు. ఆయన యువకుడిగా ఉన్నప్పటి నుంచి కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. సుదీర్ఘకాలంపాటు మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. 2000 నుంచి 2011 వరకు ముఖ్యమంత్రిగా పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి సేవలందించారని వివరించారు. ఆ రాష్ట్ర అభివృద్ధి కోసం విశేష కృషి చేశారన్నారు. యువతకు ఉపాధి అవకాశాలను కల్పించానికి, పరిశ్రమలను నెలకొల్పడానికి క్రియాశీలకపాత్ర పోషించారని తెలిపారు. ఆయన మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె. రాజయ్య, సాయిలు, జిల్లా కమిటీ సభ్యులు నర్సింలు, రేవంత్ కుమార్, అఫీస్ కార్యదర్శి పి. కృష్ణ, నాయకులు నాయకులు కృష్ణ, ప్రవీణ్, బాలరాజు, సాయిలు పాల్గొని బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

941 మొబైల్స్ రికవరీ, బాధితులకు అందజేత

వారం రోజుల వ్యవధిలోనే 135 ఫోన్ల రికవరీ
జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-సంగారెడ్డి

జనవరి-2024 నుంచి సీఈఐఆర్ పోర్టల్ నమోదు చేయబడిన 941 మొబైల్స్ రికవరీ చేసి బాధితులకు అందజేశామని జిల్లా ఎస్పీ రూపేష్ తెలిపారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో "మొబైల్ రికవరీ మేళ" నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీ కోసం గత వారం రోజుల క్రితం జిల్లాలో స్పెషల్ టీంను ఏర్పాటు చేసి, ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఈ సంవత్సరం జనవరి నుండి ఇప్పటి వరకు సీఈఐఆర్ పోర్టల్ నందు నమోదు చేయబడిన 3501 దరఖాస్తులలో 1604 ఫోన్లను గుర్తించి, 941 సెల్ ఫోన్‌లను బాధితులకు అందించామని తెలిపారు. ఇందులో గత వారం రోజుల క్రితం ఏర్పాటు చేయనడిన స్పెషల్ టీమ్-135 సెల్ ఫోన్‌లను మన రాష్ట్రంలోనే కాకుండా పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి రికవరీ చేయడం జరిగిందన్నారు. సెల్ ఫోన్ దొంగతనాల నుంచి విముక్తి కల్పించడానికై డిఓటి(డిపార్ట్మెంట్ ఆఫ్ టెలీ-కమ్యూనికేషన్) సిఈఐఆర్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, అత్యాశకు పోయి అనవసర లింకులను ఓపెన్ చేయకూడదని, ఆన్లైన్‌లో అపరిచితులతో పరిచయాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైనట్లైతే వెంటనే 1930కు కాల్ చేసి గాని, సైబర్ క్రైమ్ విభాగంలో ఫిర్యాదు చేయాలని సూచించారు. అడిషనల్ ఎస్పీ సంజీవరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


ఘనంగా ఎంపీ సురేష్ షట్టర్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ జహీరాబాద్



జహీరాబాద్ ఎంపీ సురేష్ సెట్ కారు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్ పట్టణంలోని సుభాష్ గం నందు అన్నదాన కార్యక్రమం రక్తదాన శిబిరం నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ సురేష్ షెట్కర్ ప్రజల మనిషి కనుక ప్రజల మధ్యలో జన్మదిన వేడుకలు నిర్వహించాలని కార్యకర్తలు నిర్వహించడం జరిగిందని అన్నారు. రక్తదాన శిబిరానికి కేక్ కటింగ్ కార్యక్రమాలకు తరలివచ్చినటువంటి కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు నరసింహారెడ్డి, రామలింగారెడ్డి ,హనుమంతరావు పాటిల్ ,శ్రీనివాస్ రెడ్డి, అశోక్ అప్పారావు ,నర్సింహులు, మాజీ మున్సిపల్ చైర్మన్ సుభ గుప్తా, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఖాజా మియా, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, అరుణ్, శుక్లవర్ధన్ రెడ్డి, వైద్యనాథ్ ,నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ జన్మదిన సందర్భంగా గురువారం సురేష్ షేట్కార్ స్వగృహంలో చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్, పీసీసీ సభ్యులు శంకరాయ్యస్వామి ఆధ్వర్యంలో నియోజికవర్గం కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి చరవాణి ద్వారా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఏపీవోటిఏ జన్మదిన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేయడం జరిగింది. నారాయణఖేడ్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, కౌన్సిలర్ వివేకానంద మహేందర్, రాజేష్, సద్దాం, హన్మఢ్లు, బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, ఎస్టి సెల్ అధ్యక్షులు నెహ్రు నాయక్,మాజీ జడ్పీటీసీ చందర్ నాయక్, మనూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పటేల్, మాజీ సర్పంచ్ శాంతయ్య స్వామి, మాజీ సర్పంచ్ శ్రీను, మాజీ సర్పంచ్ నాగ్ శెట్టి,మోహినొద్దీన్ కురేసి, రషీద్, ఫ్యాక్స్ డైరెక్టర్ బస్వారాజ్ , మాజీ ఎంపీటీసీ మారుతీ నాయక్,మాజీ ఉపసర్పంచ్ నారాయణ రెడ్డి, సంగమేష్ షెట్ మార్పల్లి, ఫయాజ్ ,గౌస్ చిస్తి,హేవప్ప పటేల్,కొండల్ రెడ్డి,పద్మాకర్ మాజీ వార్డ్ మెంబర్ ,సర్దార్ నాయక్, డి. జె మారుతీ నాయక్,భూపాల్, వైజనాథ్, అడివప్ప, షహీద్, లడ్డు రెడ్డి ,సిమన్,ఫీల్డ్ అసిస్టెంట్ జ్ఞాన్ రెడ్డి, శాంత్ కుమార్, మోహన్, నర్సింలు, హసం అలీ, పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ రూపేష్

నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం



బొల్లారం పోలీస్ స్టేషన్‌కు గతంలో 248 సర్వే నెంబర్‌లో ఒక ఎకరా స్థలాన్ని కేటాయించారు. కేటాయించిన స్థలాన్ని జిల్లా ఎస్పీ సి హెచ్ రూపేష్ గురువారం పరిశీలించారు. నిర్మాణానికి సంబంధించిన ప్లాన్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సంజీవ రావు, డిఎస్పీ రవిందర్ రెడ్డి, అమీన్ పూర్ సిఐ నాగరాజు, స్థానిక సిఐ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమస్యలు ప్రభుత్వానికి పట్టవా

నవ తెలంగాణ -కొండాపూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సాయిలు అన్నారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో కార్యాలయం వద్ద ఒకరోజు సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి సాయిలు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి సమస్యలపై విన్నవించిన రాష్ట్ర ప్రభుత్వం దున్నపోతు మీద వాన పడ్డట్టు మాదిరిగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనం అమలు చేస్తామని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. వెంటనే వాటిని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికన కాకుండా అవసర ప్రాతిపదికన పంచాయతీ కార్మికులను నియమించాలని కోరారు. కొండాపూర్ మండలంలోని పంచాయతీ కార్మికులకు ప్రతినెల సబ్బులు, నూనె, బెల్లం,బ్లౌజులు ఇవ్వాలని ప్రభుత్వం చెబుతున్న గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులకు ఇవేమి ఇవ్వడం లేదన్నారు. వెంటనే పంచాయతీ కార్యదర్శులపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకుని పంచాయతీ కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి సమస్యలు పరిష్కారం చేయకపోతే జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ కొండాపూర్ మండల కన్వీనర్ బాబురావు, గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు సంజీవులు, మండల ప్రధాన కార్యదర్శి వెంకయ్య, యూనియన్ మండల నాయకులు, రవి, విజేందర్, అనంతయ్య, సుశీల, సత్యమ్మ కవిత, రమేష్, విజయరావ్, లక్ష్మి మోహన్, సామెల్, లలిత, సంతోష పాల్గొన్నారు.

నాడు క్విట్ ఇండియా నేడు క్విట్ కార్పోరేట్

- ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే నిరసనలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

కార్పొరేట్ల అనుకూల బీజేపీ ప్రభుత్వ విధానాలపై కార్మిక వర్గం క్విట్ ఇండియా ఉద్యమస్ఫూర్తితో క్విట్ కార్పొరేట్ అనే నినాదంతో ఆగస్టు 9న వాడవాడలా చేపట్టనున్న నిరసనలు జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి. సాయిలు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి.ప్రసాద్, ఐఎన్‌టియుసి జిల్లా నాయకులు రాజేందర్ రెడ్డి, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు సురేష్ కుమార్‌లు పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవన్‌లో కార్మిక సంఘాల జిల్లా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.సాయిలు ప్రసాద్, రాజేందర్ రెడ్డి, సురేష్ కుమార్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. నాడు స్వాతంత్ర పోరాటంలో విదేశీయులను తరిమికొట్టడం కోసం క్విట్ ఇండియా ఉద్యమం జరిగిందని ఆ ఉద్యమ స్ఫూర్తితో క్విట్ కార్పోరేట్ కార్పొరేట్ శక్తులన్ని ఈ దేశం నుంచి వెళ్లిపోవాలని, కార్మికుల హక్కులు కాపాడుకోవడం కోసం ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. అఖిలభారత కమిటీల పిలుపుమేరకు ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం సంఘటిత అసంఘటిత కార్మికులందరూ నిరసనలు తెలియజేయాలని కోరారు. నాడు స్వాతంత్ర సమరయోధులు పోరాడి తెచ్చిన స్వాతంత్రాన్ని నేడు కార్పొరేట్ల పాలు చేస్తున్న విధానాన్ని వివరిస్తూ ఆగస్టు 14 రాత్రి కార్మికుల జన జాగరణ ఆటపాట కార్యక్రమంతో కేంద్ర ప్రభుత్వానికి నిరసన తెలియజేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం వచ్చాక కార్మిక హక్కులను హరిస్తూ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నిర్ణయాలు చేసి నాలుగు లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. వీటిని రద్దు చేయాలని కార్మిక వర్గం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. నాడు స్వతంత్రం కోసం పోరాడితే నేడు కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మికుల కోసం చేసిందేమీ లేదని విమర్శించారు. కనీస వేతనాలు సౌకర్యాల గురించి మాట్లాడిన పరిస్థితి లేదన్నారు.

జిల్లా కేంద్రంలో త్వరలో 500 పడకల ఆసుపత్రికి శంఖు స్థాపన

- వైద్య వృత్తి పవిత్ర మైనది
- వైద్య వృత్తి కి న్యాయం చేయాలి
- వైద్యులు బాధ్యత , జవాబుదారితనం కల్గి ఉండాలి
- ప్రతి పౌరునికి నాణ్యతతో కూడిన ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ లక్ష్యం
- ఆరోగ్య రీత్యా సంగారెడ్డి గుండెకాయ లాంటిది
- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ వార్డును మంత్రి పరిశీలించారు. ఆసుపత్రిలో శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని పరిశుభ్రత పాటించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు సూచించారు. ఈ సందర్భంగా మెడిసిన్ స్టాక్ రూమ్‌లో డయాలసిస్ సెంటర్‌ని మంత్రి పరిశీలించారు. నిర్మాణం లో ఉన్న మెడికల్ కళాశాలను పరిశీలించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అధ్యాపకులతో మేడికోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో త్వరలో 500 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేసుకుందామన్నారు. వైద్య వృత్తి చాలా పవిత్రమైందని, దానిని బాధ్యత జవాబుదారితనంతో నిర్వర్తించాలన్నారు. రోగులతో సమిష్టిగా కలిసిపోతూ వైద్య వృత్తికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులకు సూచించారు. తెలంగాణలో పేదవానికి, జబ్బు పడ్డ ప్రతి పౌరునికి నాణ్యతతో కూడిన ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. సంగారెడ్డి చుట్టుపక్కల నుంచి వచ్చే నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యరీత్యా సంగారెడ్డి గుండెకాయలాంటిదన్నారు. దవాఖానా పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ప్రైవేటు దవాఖానాలు ఇష్టారాజ్యంగా వైద్యం చేయకుండా మెడికల్ చట్టాలను పాటించాలని సూచించారు. జిల్లా హాస్పిటల్‌లో అన్ని పరికరాలు యంత్రాలు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ దవాఖానాలో వైద్యం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ దవఖానాలో అనుభవం గల వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. డయాలసిస్ బెడ్లు పెంచాలని, రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దవఖాన ఆవరణలో పెండింగ్‌లో ఉన్న హాస్టల్ భవనాలను, అసంపూర్తిగా ఉన్న భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు, ట్రైనీ కలెక్టర్ మనోజ్, టిజి ఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, మునిసిపల్ చైర్మన్ విజయలక్ష్మి, ఆర్‌డిఓ వసంత కుమారి, డిఎంఈ డా.ఎన్.వాణి, జి జి హెచ్ సూపరెంటెండెంట్ డా.అనిల్ , జిఎంసి ప్రిన్సిపాల్ డా.సుధా, డిఎం హెచ్ఓ డా.గాయత్రీ, టిపిసిసి ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- 2023-24 సంవత్సరం సిఎస్ఆర్ బకాయిలు రూ.160 కోట్లు
- జిల్లాలోని ఐదు క్లస్టర్లలో పనులు వేగంగా పూర్తి చేయాలి
- సిఎస్ఆర్ నిధులతో విద్య వైద్య సౌకర్యాలు మెరుగుపరచాలి.
- పరిశ్రమల ప్రతినిధులు అధికారులతో రాష్ట్ర వైద్య
- మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష



నవతెలంగాణ - మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం కలెక్టరేట్లో జిల్లాలోని పరిశ్రమల ప్రత్యేకతలు అధికారులతో సీఎస్ఆర్ నిధుల వినియోగంపై సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల తీరు తెన్నెలపై జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి జిల్లాలో సిఎస్ఆర్ నిధులు రూ.160 కోట్లు బకాయిలు ఉన్నట్లు తెలిపారు. క్లస్టర్ అధికారులు తమ క్లస్టర్ పరిధిలోని పరిశ్రమల ప్రతినిధులు వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసి సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు . సి ఎస్ ఆర్ నిధులతో పరిశ్రమ ఉన్న ప్రాంతం తో పాటు జిల్లాలో ఆయా పరిశ్రమల యాజమాన్యాలు అభివృద్ధి పనులు చేపట్టేలా పరిశ్రమల ప్రతినిధులకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులు, చూద్దాంలే అన్న ధోరణిని వీడి విద్యా, వైద్య సౌకర్యాల మెరుగు కోసం సిఎస్ఆర్ నిధులు ఖర్చు పెట్టేలా పరిశ్రమల ప్రతినిధులను చైతన్యపరచాలన్నారు. సిఎస్ఆర్ నిధులతో ప్రభుత్వ పాఠశాలల్లో, కేజీబీవీ పాఠశాలలో ఆరోగ్య కేంద్రాలు బాలబాలికల గురుకుల పాఠశాలలు కళాశాలలో ఆరోగ్య కేంద్రాలు కావలసిన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు సిఎస్ఆర్ పనులలో రెసిడెన్షియల్ పాఠశాలల ఆర్‌సిఓలు వైద్యాధికారులు విద్యాశాఖ పరిశ్రమల శాఖ సంబంధిత అధికారులు సమన్వయంతో పనులను గుర్తించి వేగంగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన సమాజాభివృద్ధి పనులు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. జిల్లాలో ఐదు క్లస్టర్ లలో గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సిఎస్ఆర్ నిధుల పనులు ఇంకా పూర్తి కాలేవని పరిశ్రమల యాజమాన్యం చూద్దాంలే అని నిర్లక్ష్య ధోరణిని వీడాలని సూచించారు. జిల్లాలో అక్కడక్కడ యువత డ్రగ్స్ వరకు అలవాటు పడుతున్నట్లు తెలుస్తుందని యువత డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుతాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఐదు క్లస్టర్ల అధికారులు పరిశ్రమల శాఖ జీఎం పిసిబి అధికారులు ఈడి మైన్స్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సిబ్బంది, జి డబ్ల్యూ జిల్లా వైద్యాధికారి, ఫుడ్ అండ్ సేఫ్టీ, ఎక్సైజ్ శాఖ, అసిస్టెంట్ ట్రాన్స్పోర్ట్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి సమన్వయంతో పనిచేసి జిల్లాలో సిఎస్ఆర్ పనులు వేగంగా పూర్తయ్యేలా కృషి చేయాన్నారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిదని మంత్రి పేర్కొన్నారు. ఐదు క్లస్టర్ల అధికారులు పరిశ్రమల శాఖ జీఎం పిసిబి అధికారులు ఈ డి మైన్స్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సిబ్బంది, జి డబ్ల్యూ ,జిల్లా వైద్యాధికారి ,ఫుడ్ అండ్ సేఫ్టీ, ఎక్సైజ్ శాఖ ,అసిస్టెంట్ ట్రాన్స్పోర్ట్ అధికారి, జిల్లా విద్యాశాఖ అధికారి సమన్వయంతో ఫార్మా పరిశ్రమల్లో తయారయ్యే డ్రగ్స్ వివరాలు సేకరించాలని ఆదేశించారు . యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అందరిదని మంత్రి అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు అన్ని శాఖలకు చెందిన అధికారులు సామాన్యంతో పని చేయాలని సూచించారు ఈ సందర్భంగా సమావేశంలో మాదకద్రవ్యాలు డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై జిల్లా పోలీస్ శాఖ అప్కారి శాఖ అధికారులు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి , ట్రైనీ కలెక్టర్ మనోజ్ , సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో దళితుల అభివృద్ధి కోసం నిధులు పెంచాలి

- ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలుకు చట్టం చేయాలి
- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి.అశోక్



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ దళిత కోఆర్డినేషన్ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సంగారెడ్డిలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్), తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం(వ్యకస)ఆధ్వర్యంలో గురువారం కొత్త బస్టాండ్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి. అశోక్, వ్యకాస జిల్లా కార్యదర్శి ఏం. నర్సిములు మాట్లాడుతూ ఇటీవల కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన 2024-25 బడ్జెట్ దళిత సమాజాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. భారతదేశంలోని దళితులు 20 శాతం ఉండగా కేవలం 11% నిధులు మాత్రమే కేటాయించారని గత పది ఏళ్ల కాలంలో 3.2% నిధులు మాత్రమే కేటాయించరాని అని అన్నారు.సామాజిక అభివృద్ధికి, దళిత సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం తగిన బడ్జెట్‌ను కేటాయించడం లేదని విమర్శించారు. గత దశాబ్ద కాలంగా బీజేపీ హయాంలో షెడ్యూల్డ్ కులాల బడ్జెట్ ఖర్చులు తగ్గుముఖం పట్టాయన్నారు. ఎస్సీలకు కేటాయించిన మొత్తం రూ. 1,65,493 కోట్లు, ఇది దాదాపు మధ్యంతర బడ్జెట్‌కు సమానంగా ఉంటుంది అని లక్ష్యం లేని కేటాయింపుల ట్రెండ్ కొనసాగుతోందనీ అన్నారు. దాదాపు 3.2% (రూ.46,195 కోట్లు) మాత్రమే నేరుగా ఎస్సీలకు చేరుతోందన్నారు. బడ్జెట్ కేటాయింపులు, వ్యయాలను పెంచాలని, షెడ్యూల్డ్ కులాల సబ్ ప్లాన్ (ఎస్‌సిఎస్‌పి)ని జాతీయ స్థాయిలో అమలు చేయాలన్నారు. ప్రయివేటు రంగంలో దళితులకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని కోరారు. ప్రభుత్వ రంగ ప్రైవేటీకరణను ఆపాలని బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని విద్యా, ఉపాధి మరియు పారిశ్రామిక రంగాలలో షెడ్యూల్డ్ కులాల వారి భాగస్వామ్యాన్ని మెరుగుపరచడానికి తగిన వనరులను అందించడం, సాధికారతను పెంచాలని కోరారు. ప్రమోషన్లలో రిజర్వేషన్ల రాజ్యాంగ ప్రకారం అమలు చేయాలని దళితులపై అఘాయిత్యాలు జరగకుండా నిరోధించడానికి ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి శివకుమార్, జిల్లా కమిటీ సభ్యులు ప్రభాకర్ మహేష్ నాయకులు రాజేష్ నితిన్ వ్యకస జిల్లా నాయకులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎంపీ జన్మదిన వేడుకలు

- రోగులకు పండ్లు పంపిణీ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-న్యాల్‌కల్



కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో న్యాల్‌కల్ గ్రామంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీ సురేష్ శెట్కర్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని న్యాల్‌కల్ గ్రామంలో ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అలాగే ముఖ్య చౌరస్తాలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలిపారు. సెల్ ఫోన్ల వాట్సాప్ మెసేజ్ ద్వారా ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ మరిన్ని జన్మదిన వేడుకలు చేసుకోవాలని భగవంతుని కోరుకున్నారు. రాజకీయ అనుభవం పేదల బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి ప్రజల కోసం అనేక సేవలు అందించిన ప్రజా నాయకుడు ఎంపీ సురేష్ షెట్కర్ అని న్యాల్‌కల్ సొసైటీ చైర్మన్ సిద్ధిలింగయ్య స్వామి అన్నారు ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో న్యాల్ కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి , తిరుపతి రెడ్డి, అశ్విన్ పాటిల్, జీవన్ రెడ్డి, నాగేష్, జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు సిద్ధి లింగయ్య స్వామి, శ్రీనివాస్, భద్రుస్వామి, అడివప్ప, సురేష్, విజయ్, మైబూబ్ , హైమద్, మక్సుద్, సాయి, కాంగ్రెస్ కార్యకర్తలు యువకులు అభిమానులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
శుక్రవారం | 09 ఆగస్టు 2024 | www.navatelangana.com

ప్రభుత్వం పిఆర్సి వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-జోగిపేట



ప్రభుత్వం పిఆర్సిని వెంటనే అమలు చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్స్ గోవిందా రెడ్డి, సోమశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పాటిల్‌లు డిమాండ్ చేశారు. గురువారం మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన బదిలీలలో జరిగిన తప్పులను సరిచేసి ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని వారు కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అజీమ్, సర్ఫరాజ్ అలీ, నాయకులు చంద్ర ప్రకాష్, సాయిలు చారి, కృష్ణ, అనిత తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం

- మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి

నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం



పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరమవుతాయని మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్ రెడ్డి అన్నారు. గురువారం స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా దోమల వ్యాప్తి నివారణకు శ్రీరామ్ నగర్ కాలనీలోని మాధవాని కుంటలో మున్సిపల్ కమిషనర్ మంగతయారుతో కలిసి ఆయిల్ బాల్స్ వదిలారు. డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఎస్ హెచ్ జి సభ్యులకు, పాఠశాలల్లోని విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సులకు ముఖ్య అతిథిగా వైద్యాధికారి శ్రీమతి నిర్మల, సిబ్బంది పాల్గొని అవగాహన కల్పించారు. సాయంత్రం వివిధ వార్డుల్లో ఫాగింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శైలజ, శ్రీ సాయి కిరణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, మేనేజర్ శ్రీమతి నిర్మల, రెవెన్యూ అధికారి టి నర్సింలు, వార్డు ఆఫీసర్లు, ఆర్‌పిలు, ఆశా వర్కర్లు బిల్ కలెక్టర్లు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్డీవో ఆకస్మిక తనిఖీ

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్



నాగల్‌గిద్ద తహశీల్దారు కార్యాలయాన్ని నారాయణఖేడ్ ఆర్‌డీఓ ఎస్. అశోక్ చక్రవర్తి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని పెండింగ్ సమస్యలను జనన, మరణ ధృవపత్రాలు సర్టిఫికెట్స్, ధరణి దరఖాస్తులు, కళ్యాణ లక్ష్మి, షాధి ముబారక్ దరఖాస్తులను పరిశీలించారు. త్వరితగతిన పెండింగ్ పనులు పూర్తి చేయాలని తహశీల్దార్ రమా దేవిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల గిర్దవర్లు హన్మంతు రెడ్డి, మొహమ్మద్ తాజొద్దిన్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయం ముందు అపరిశుభ్రతనే

నవతెలంగాణ-మనూర్



మండల కేంద్రమైన నాగల్‌గిద్దా మండల పరిషత్, తహసీల్దార్ కార్యాలయాల ముందు అపరిశుభ్రత నెలకొంది. ప్రభుత్వం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహిస్తుంది. మండలం అధికారులు గ్రామాలలో పరిశుభ్రత పనులు చేపట్టాలని ర్యాలీలు నిర్వహించి ప్రచారం చేస్తున్నారు. కాని అధికారుల కార్యాలయం ఆవరణలో మాత్రం అపరిశుభ్రతనే ఉంది. ప్రజలు ఈ అపరిశుభ్రతను చూసి పరిశుభ్రత అంటే ఇదేనా అని అంటున్నారు. కార్యాలయం ముందు. బురద లేకుండా చెత్త చెదారం తొలగించి పరిశుభ్రతగా ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

పచ్చదనం పెంపొందించాలి



నవతెలంగాణ-జిన్నారం

ప్రతి ఒక్కరు పచ్చదనం పెంచేందుకు సమిష్టిగా కృషి చేయాలని తహశీల్దార్ బిక్షపతి అన్నారు. మండల పరిధిలోని కొడకంచి గ్రామంలో గురువారం ప్రాథమిక పాఠశాలను సందర్శించి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు విద్యార్థులకు పచ్చదనం స్వచ్ఛదనం గురించి ప్రత్యేకంగా సూచనలు చేశారు. తదనంతరం గ్రామస్తులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ, మల్లేష్ ,నాగరాజు, వీరేందర్ బాలేష్, పంచాయతీ సెక్రటరీ, పుట్టగూడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తక్కువ ప్రీమియంతో ఎక్కువ లాభం

నవతెలంగాణ-న్యాల్‌కల్



రైతులు, వ్యవసాయ కూలీలు గ్రామీణ పోస్ట్‌ఆఫీస్‌లో తక్కువ ప్రీమియం చెల్లిస్తే రూ. 10 లక్షల జీవితా బీమా వస్తుందని రేజింతల్ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఏ.గిరిశ్రీనివాస్ రేజింతల్ గ్రామస్తులకు తెలియజేశారు. రేజింతల్ గ్రామీణ పోస్ట్ ఆఫీస్‌లో ఒక సంవత్సరానికి రూ.560లు చెల్లిస్తే ప్రమాద జీవిత బీమా రూ.10 లక్షలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇది రైతులు, వ్యవసాయ కూలీలకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు . కేందద్ర పప్రభుత్వం పప్రవేశ పెట్టిన ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ తపాలా పోస్ట్ ఆఫీస్‌లో పెట్టుబడి పెట్టినట్లయితే అధిక లాభాలు వస్తాయన్నారు.

వయనాడ్ బాధితులకు విరాళాల సేకరణ



నవతెలంగాణ-జిన్నారం

కేరళ రాష్ట్రంలోనిలోని వయనాడ్ ప్రాంతంలో ప్రకృతి వైపరీత్యానికి గురైన వరద బాధితులను అండగా నిలవాలని సీఐటీయూ నాయకులు కోరారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు నేపథ్యంలో జిన్నారం మండలం సీఐటీయూ శ్రేణులు కార్మికులు విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు జిన్నారం మండల పరిధిలోని పారిశ్రామిక ప్రాంతమైన కాజీపల్లి టిఐడిసి పరిశ్రమలో గురువారం పలువురు కార్మికులు విరాళాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక శ్రేణులు ఉత్సాహంగా పాల్గొని విరాళాలను సేకరించారు.

కరెంటు షాక్ కొట్టి భవన కార్మికుడి మృతి

నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

కరెంటు షాక్ కొట్టి ఓ భవన కార్మికుడి మృతి చెందిన సంఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్థానికులు తెల్పిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం బొల్లారం లోని గ్రేటర్ ఇన్ ఫ్రా ప్రాజెక్టులో రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు రాధే శ్యాం మీనా (27) గ్రానైట్ టైల్స్ పని చేస్తుండగా సాయంత్రం నాలుగు గంటల సమయంలో ప్రమాదవశాత్తు కరెంటు షాక్ కొట్టి అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు.

బావిలో పడి వ్యక్తి మృతి







నవతెలంగాణ-ఝరాసంగం

మద్యానికి బానిసై మతిస్థిమితం లేకుండా ఓ వ్యక్తి బావిలో పడి మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో జరిగింది. స్థానిక ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని మాచ్నూర్ గ్రామం ముల్క శ్రీనివాస్ (35) పెయింటింగ్ పనిచేస్తుండేవాడు. మతిస్థిమితం లేకుండా మద్యానికి బానిసై తిరిగేవాడు. ఈనెల 5వ తేదీన ఇంటి నుంచి వెళ్లి కనిపించకుండా పోయాడు. చుట్టుపక్కల ఎక్కడ వెతికిన ఆచూకీ కనబడకపోవడంతో గురువారం గ్రామ శివారులోని బేగరి తుల్జప్ప వ్యవసాయ బావిలో శవమై కనిపించాడు. వెంటనే ఆయన అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. బావిలో నుంచి శవాన్ని తీసి పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

- స్థానిక ఎంపీడీవో ఆఫీస్ దగ్గర ధర్నా
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్







నవతెలంగాణ-సదాశివపేట

గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం రూ. 21 వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వి ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఒక్కరోజు సమ్మె సందర్భంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచుతానని సిబ్బందిని పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చినా అమలు జరపడం లేదన్నారు. అనేక గ్రామాలలో జీతాలు కూడా పెండింగ్‌లో ఉన్నాయన్నారు, గ్రామపంచాయతీ సిబ్బందిని తక్షణమే పర్మినెంట్ చేయాలని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు . గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి దశరథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారు ఎన్నికల ముందు అనేక మాటలు చెప్పి ఆచరణలో మాత్రం అమలు జరపడం లేదన్నారు. అనేక రకాల పనులు చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని గుర్తించడం లేదన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ నాయకత్వంతో చర్చలు జరిపి పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని యెడల ఈ రాష్ట్ర ప్రభుత్వంపై మరోపోరాటం చేయాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు శేఖర్, సంజీవులు, నగేష్ ఆనందం, మహేష్, రామచందర్, మైపాల్, పోచయ్య, యాదమ్మ సుమలత, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మునిపల్లి

ఎన్నికల ముందు తమకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని డిమాండ్ చేస్తూ గురువారం మండల కేంద్రమైన మునిపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు పాల్గొని మాట్లాడారు.

గ్రామపంచాయతీ ఉద్యోగుల కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, కార్మికులకు పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 21 వేలు ఇవ్వాలని, సిబ్బందిని తక్షణమే పర్మినెంట్ చేయాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచుతానని సిబ్బందిని పర్మినెంట్ చేస్తా అని హామీ ఇచ్చిన అమలు జరపడం లేదని, అనేక గ్రామాలలో జీతాలు కూడా పెండింగ్‌లో ఉన్నాయన్నారు, పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 21 వేలు ఇవ్వాలని గ్రామపంచాయతీ సిబ్బందిని తక్షణమే పర్మినెంట్ చేయాలన్నారు. అలాగే మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. ఎన్నికల ముందు అనేక మాటలు చెప్పిన ఆచరణలో మాత్రం అమలు జరపడం లేదన్నారు. అనేక సంవత్సరాల నుంచి పోరాడుతున్న చాలీచాలని జీతాలతో పని చేస్తున్న మేము మా కుటుంబ పోషణ గడపడం చాలా కష్టంగా ఉందన్నారు. అనేక గ్రామాలలో అనేక రకాల పనులు మేము చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బందిని గుర్తించడం లేదన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ నాయకత్వంతో చర్చలు జరిపి మా సమస్యలు పరిష్కరించాలని లేదు యెడల మరో పోరాటం ఈ రాష్ట్ర ప్రభుత్వంపై చేయాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు ఇమ్మానియేల్, సాయిరాం, రవి, బిక్షపతి, ప్రభాకర్, నగేష్, నవీన్ , మల్లేశం, నర్సింలు, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జోగిపేట

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని, కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం అమలు చేయాలని సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి డి. విద్యాసాగర్ అన్నారు. గురువారం జోగిపేటలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్నిరద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్ లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలని, ప్రతి నెల సబ్బులు, నూనె లు ఇతర వస్తువులు ఇవ్వాలన్నారు. పంచాయతీ కార్మికులకు కనీస వేతనం 21 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల పట్ల అధికారులు వేధింపులు తక్షణమే ఆపాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, వేధింపులకు గురి చేస్తున్న పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కార్యాలయ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జీపి కార్మిక సంఘం నాయకులు వీరేశం, దుర్గేష్, పెంటయ్య, మల్లేశం, మహేందర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

వాయనాడ్ వరద బీభత్సాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

- కేరళ రాష్ట్ర వరద బాధితుల పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష సరైనది కాదు
- బాధితులను ఆదుకోవాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్
- వాయనాడ్ వరద బాధితులు కోసం సిపిఎం విరాళాల సేకరణ



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

వాయనాడ్ వరద బీభత్సాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించి బాధితులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ పట్టణంలో గురువారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కేరళ రాష్ట్రం వాయనాడ్ వరద బాధిత కోసం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ మాట్లాడుతూ ఇటీవల కేరళ రాష్ట్రంలో వాయనాడ్ జిల్లాలో కొండచరియలు విరుచుక పడటం, వరదల బీభత్సంతో గ్రామాలకు గ్రామాలు తుడిచి పెట్టుకపోయయాన్నరు. 400 మందికి పైగా చనిపోయారని వేలాదిమంది ప్రజలు నిరాశ్రులైనారని ఆవేదన వ్యక్తం చేశారు. తీవ్ర ప్రాణ నష్టం ఆర్థిక నష్టం జరిగిందని అన్నారు ఇప్పటికి వేలాదిమంది పునరావాస కేంద్రాల్లో ఉన్నారన్నారు. నిలువు నీడ లేదని వరద బాధితులు ఆదుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి ఆర్థిక ప్యాకేజీ ప్రకటించకపోవడం ధారుణమని, కేరళ రాష్ట్రం వరద బాధితులపై వివక్ష చూపడం దారుణమన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం నారాయణఖేడ్ ఏరియా కమిటీ బాధ్యులు నల్లవల్లి రమేష్ ప్రజాసంఘాల నాయకులు సంతోష్ శ్రీనివాస్ మైపాల్ పాల్గొన్నారు.

ఉద్యోగులకు డీఏ ప్రకటించి, పీఆర్‌సీని అమలు చేయాలి

నవతెలంగాణ-జహీరాబాద్



రాష్ట్ర పప్రభుత్వ ఉద్యోగులకు డీఏ ప్రకటించి, పీఆర్‌సీని అమలు చేయాలని టీఎస్ యూటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) మొగుడంపల్లి మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని వివిధ పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెడ్పిహెచ్ఎస్ ధనసిరి ప్రధానోపాధ్యాయులు రమేష్ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్యామయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన డియర్ నెస్ అలవెన్స్ (డి. ఎ) 5 పెండింగ్లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే డి.ఏ ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రెండవ పిఆర్సి కమిటీ నివేదికపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు జరిపి 30 శాతం ఫిట్మెంట్ తో అమలు చేయాలని, చాలా రోజులుగా పెండింగ్‌లో ఉన్న జీపిఎఫ్, టిఎస్జిఎల్ఐ, ఇతర బిల్స్ వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జహీరాబాద్ మండల అధ్యక్షులు శిరాజుద్దీన్ జిల్లా కమిటీ సభ్యులు ప్రశాంత్ కుమార్,మొగుడం పల్లి మండల కార్యదర్శి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు..

ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-రామచంద్రాపురం



తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ చంద్రశేఖర్ అన్నారు. రామచంద్రాపురం మండలం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జనరల్ బాడీ సమావేశం గురువారం సంఘ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చంద్రశేఖర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులు తమ కనీస డిమాండ్లు సాధించేందుకు అనేకసార్లు వినతి పత్రాలు సమర్పించామన్నారు. రిటైర్డ్ ఉద్యోగస్తులు అందరూ సంఘటితంగా తమ కనీస డిమాండ్లు సాధించేందుకు ముందుకు సాగాలన్నారు. జనరల్ బాడీ సమావేశాన్ని కార్పొరేటర్ పుష్ప నగేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఉద్యోగుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి, ప్రధాన కార్యదర్శి మురళీధర్, మండల అధ్యక్షులు శంకరం గౌడ్, అసోసియేట్ అధ్యక్షులు నాగభూషణం, ప్రధాన కార్యదర్శి రాములు, నాయకులు బసవేశ్వర్, బక్కారెడ్డి, శంకర్, బస్వరాజు, శంకర్, రామచందర్, ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాలికల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి

- టాయిలెట్స్ బాత్రూమ్స్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్





నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలో ఉన్న గర్ల్స్ స్కూల్‌లో విద్యార్థినీలకు కనీస మౌలిక వసతులు కల్పించాలని ఎస్.ఎఫ్.ఐ. జిల్లా గర్ల్స్ కన్వీనర్ వాణి డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం పాఠశాలను సందర్శించి విద్యార్థుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలో ఉన్న గర్ల్స్ పాఠశాలలో విద్యార్థులకు సరిపడా టాయిలెట్స్ బాత్రూమ్స్ లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు త్రాగే నీరు లేక బోర్ వాటర్ వాడుతున్నారని, లైబ్రరీలో పుస్తకాలు లేవన్నారు. చదివిన పుస్తకాలు మళ్లీ మళ్లీ చదవాల్సి వస్తుందన్నారు. కావున విద్యార్థులకు జ్ఞానం పెంచుకునే విధంగా లైబ్రరీకి సరిపడా పుస్తకాలు పెట్టాలన్నారు. మధ్యాహ్న భోజనం రోజువారీగా నీళ్ల చారుతో కలిపిన పప్పు మాత్రమే పెడుతున్నారని కూరగాయలు పెట్టడం లేదని, దీంతో విద్యార్థులు ఇంటి నుండే బాక్సులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. కావున ప్రభుత్వం మధ్యాహ్న భోజనానికి సంబంధించిన కూరగాయలకు కూడా ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు గర్ల్స్ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నారాయణఖేడ్ డివిజన్ కన్వీనర్ అక్షయ్, కో కన్వీనర్ గణేష్ సాయి ఈశ్వర్ దత్తు తదితరులు పాల్గొన్నారు.

బస్తీ బాటలో వచ్చిన సమస్యలపై 12న ఆర్డీవో కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-జహీరాబాద్



బస్తీ బాటలో వచ్చిన సమస్యలపై 12న చేపట్టనున్న ఆర్డీవో కార్యాలయం ముట్టడిని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జహీరాబాద్ ఏరియా కమిటీ సభ్యులు మహిపాల్ కోరారు. జహీరాబాద్ పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గత పది రోజులుగా సీపీఐ(ఎం) బస్తీ బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బస్తిబాటలో వచ్చిన సమస్యలపై 12న ఆర్‌డీఓ కార్యాలయాన్ని ముట్టడించనున్నారు. ఈ మేరకు కరపత్రాన్ని గురువారం శ్రామిక్ భవన్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంలో పేదలు పెద్ద ఎత్తున సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఏ వార్డులో ఏ గల్లీలో చూసినా రోడ్లు మురికి కాలువలు అధ్వాన్నంగా మారాయని వాటన్నింటి కోసం నిధులు ప్రభుత్వం కేటాయించాలని అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ పట్టణంలో నిర్వీర్యంగా ఉన్న అనేక రకాల సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. రోజు రోజుకు విస్తరిస్తున్న పట్టణంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. పెన్షన్లు రేషన్ కార్డులు, సర్టిఫికెట్లు ఇచ్చిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇలా అనేక ప్రజా సమస్యలపై 12న జరిగే మున్సిపల్ ముట్టడిని జయప్రదం చేయాలని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో సీపీఎం నాయకులూ సలీమొద్దిన్, బక్కన్న, శాంతమ్మ, ముతబీర్, రాజు తదితరులున్నారు.

జహీరాబాద్ ఇన్చార్జి ఎఫ్ఆర్ఓగా కే దేవీలాల్

నవతెలంగాణ-జహీరాబాద్



జహీరాబాద్ ఇన్చార్జి ఎఫ్ఆర్ఓగా కే.దేవిలాల్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జహీరాబాద్ నియోజకవర్గంలోని పర్షపల్లి సజ్జాపూర్ గ్రామాలలోని ఫారెస్ట్ భూములలో 20 హెక్టార్లలో 22 వేల మొక్కలను నాటేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఇందుకోసం ఆయా నర్సరీలతో పాటు నారాయణఖేడ్ నుంచి కూడా చెట్లను తీసుకువస్తున్నామని తెలిపారు. అడవి ప్రాంతంలో ప్రధానంగా పండ్ల తోట అయిన చింత ఉసిరిలతోపాటు వివిధ రకాల చెట్లను నాటనున్నట్లు తెలిపారు. జహీరాబాద్ అర్బన్ పార్క్‌లో మిగిలి ఉన్న పనులు చేపట్టేందుకు నిధులు రానందున మరోమారు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని తెలిపారు. అడవులలో చెక్ డాంల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఇదివరకు జహీరాబాద్ ఎఫ్ఆర్ఓగా ఉన్న రాధికా రెడ్డి సెలవుపై వెళ్లడంతో తనకు జహీరాబాద్ డిఎఫ్ఓగా అదనంగా బాధ్యతలు అప్పగించారని తెలిపారు.

నిబంధనలు అతిక్రమించిన వాహనాలు సీజ్

నవతెలంగాణ-న్యాల్‌కల్



సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రోడ్డుపై నెంబర్ ప్లేట్ లేని వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు తెలిపారు. గురువారం ముంగి చౌరస్తాలో సంగారెడ్డి ఏఆర్ హెడ్ క్వార్టర్ జానీ డాగ్స్ స్క్వాడ్‌తో రూరల్ సీఐ ఆధ్వర్యంలో హద్నూర్, ఝరాసంఘం , రాహికోడ్, పోలీసులు మెగా వాహన తనిఖీలు చేపట్టారు నిబ ంధనలు అతిక్రమించి సరైన పత్రాలు నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీలో 10 బైకులు సిజ్ చేశామని రూరల్ సీఐ హనుమంతు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాల తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎస్సైలు కృష్ణయ్య, పోలీసులు రాజశేఖర్, ఉన్నారు.

ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ వరం లాంటిది

- ఎమ్మెల్యే మాణిక్ రావు

నవతెలంగాణ-జహీరాబాద్



ఆపదలో ఉన్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి వరంలాంటిదని ఎమ్మెల్యే మాణిక్య రావు అన్నారు గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జహీరాబాద్ పట్టణానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు సుమారు రూ.8 లక్షల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్యరావు మాట్లాడుతూ రోజురోజుకు వస్తున్న మార్పుల కారణంగా ఎంతోమంది వివిధ రకాల వ్యాధులు, రోడ్డు ప్రమాదాలకు గురై ఆర్థికంగా దెబ్బతింటున్నారన్నారు. ఆపదలో ఉన్న వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు నామ రవికిరణ్ ,ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా,మహిళ నాయకురాలు పద్మజ, నాయకులు తులసి దాస్ గుప్తా, గణేష్, చంద్రయ్య, నసీర్, అలీం, దేవిదస్, అలి, శంశిద్దిన్, పండరినాథ్, సమెల్, నిజామ్, లక్ష్మీకాంత్, లవన్, ఫయాజ్, సందీప్ రాజ్, నరేష్ రెడ్డి, అక్తర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

నవతెలంగాణ-జోగిపేట

జనగామ జిల్లా న్యాయవాదులు అమృతారావు, కవితలపై పోలీసుల దాడిని నిరసిస్తూ గురువారం జోగిపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి, జోగిపేట కోర్టు జడ్జి ధనలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ రోజురోజుకు న్యాయవాదులపై పోలీసుల దాడులు పెట్రేగిపోతున్నాయన్నారు. దాడికి నిరసనగా రెండు రోజులపాటు విధులు బహిష్కరిస్తున్నట్లు వారు ప్రకటించారు. దాడులు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సీనియర్ నాయకులు ఎస్. కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, సంగమేశ్వర్, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అల్లే శ్రీకాంత్, సభ్యులు సార వెంకటేశం, శివ ప్రసాద్, లింగమయ్య, నర్సింలు, మల్లేశం, వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమ్మ పాలు అమృతం



నవతెలంగాణ-టేక్మాల్

అమ్మ పాలు అమృతం లాంటివి అని ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్రీ శైల అన్నారు. గురువారం మండల కేంద్రంలోని గాంధీ భవన్లో తల్లిపాల వారోత్సవాలు భాగంగా ర్యాలీ నిర్వహించి అవగాహన సదస్సును ఏర్పాటు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ఆధునిక నాగరికత పోకడలతో అమ్మతనాన్ని మరిచి కొంతమంది గర్గ తల్లి గర్బీ లింగ నిర్ధారణ చేసి భ్రూణహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఆస్పత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె హెచ్చరించారు. ఆడపిల్లలను పెంచాలి చదివించాలని కాన్సెప్ట్‌తో పిల్లలను పెంచాలని ఆమె తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు నిర్వహించి వారిని పూజించారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి రియాజుద్దీన్, మాట్లాడారు. తల్లిపాల విశిష్టతపై గర్భిణీ స్త్రీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంతాలు, చిన్నపిల్లలకు అన్నప్రాసన, సామూహిక విద్యాభ్యాసం. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

రైతులను బెదిరించి దీక్ష విరమింప చేశారు

సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం

నవతెలంగాణ-నర్సాపూర్

కాంగ్రెస్ నాయకులు రైతులపై బెదిరింపులకు పాల్పడి దీక్ష విరమింప చేశారని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం ఆరోపించారు. గురువారం మాట్లాడుతూ కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులు తమకు న్యాయం చేయాలని 28 రోజుల నుంచి నర్సాపూర్ అంబేద్కర్ చౌరస్తాలో దీక్ష చేస్తున్నారన్నారు. దీక్ష చేస్తున్న రైతులకు న్యాయం చేయాల్సింది పోయి కాంగ్రెస్ నాయకులు రైతులకు మాయ మాటలు చెప్పడంతోపాటు బెదిరింపులకు పాల్పడి దీక్ష విరమింప చేశారన్నారు. రైతులకు న్యాయం జరగాలంటే కలెక్టర్ లేదా మంత్రి, ఎమ్మెల్యే ఆర్డీవో స్థాయి అధికారులు వచ్చి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన తర్వాతే దీక్ష విరమింప చేయాలి తప్ప కాంగ్రెస్ నాయకులు ఏ అధికారంతో రైతులను దీక్ష విరమింప చేస్తారని ప్రశ్నించారు. రైతులకు న్యాయం జరగకుంటే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఆందోళన చేస్తామన్నారు.

ప్రతి ఒక్కరికి అందుబాటులో మైక్రో ఏటీఎం



నవతెలంగాణ-మనోహరాబాద్

వృద్ధులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా ప్రతి ఒక్కరికి డబ్బులను డ్రా చేసుకునేందుకు వీలుగా గ్రామంలోనే ఏపీజీవీబి బ్యాంకు ద్వార మైక్రో ఏటీఎంను ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తీర్చిందని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్‌ముదిరాజ్ పేర్కొన్నారు. మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కాళ్ళకల్‌లో గ్రామానికి చెందిన అచ్చగౌని సత్యనారాయణగౌడ్‌కు ఏపీజీవీబి బ్యాంకు మైక్రో ఏటీఎంను మంజూరి చేసింది. కాగా గురువారం రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మైక్రో ఏటీఎంలో ఎవరైనా డబ్బులను జమ చేసుకోవచ్చని, డబ్బుల కోసం బ్యాంకులలో క్యూలైన్‌లో నిలబడి ఇబ్బందులు పడకుండా మైక్రో ఏటీఎం చాలా ఉపయోగపడుతుందని సూచించారు. వృద్ధులు కూడా వృద్ధాప్య పెన్షన్‌ను కూడా ఇక్కడే తీసుకోవచ్చని తెలిపారు. ఇక్కడ డబ్బులు తీసుకున్నా ఖాతాలో జమ చేసినా ఎలాంటి రుసుము ఉండదని ప్రజలు మైక్రో ఏటీఎంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబి ఐరిక్స్ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ శేఖర్, చానల్ మేనేజర్ రాజు, మనోహరాబాద్ డీలర్ అజయ్‌కుమార్‌గౌడ్, పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సమ్మె



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు పెద్ద శంకరంపేటలో గురువారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో పేట పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పి రాములు, వివేక్, భూమయ్య, చాకలి రాములు, మానయ్య, లచ్చమ్మ, సాయమ్మ, సుశీల, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.


నేడు ఇస్లాంపూర్‌కి మంత్రి కొండా సురేఖ రాక



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అటవీ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ శుక్రవారం స్వచ్ఛదనం పచ్చదనం అనే కార్యక్రమంలో పాల్గొంటారని తూప్రాన్ మండల ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈవో సిహెచ్.ఎల్లయ్య తెలిపారు. వారు గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇస్లాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 8:30 కు జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ హాజరై మొక్కలు నాటనున్నారన్నారు. మంత్రి కొండా సురేఖతో పాటు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి అధికారులు ప్రజాప్రతినిధిలో సకాలంలో హాజరుకావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషాద్రి, ఎంపీఓ సతీష్, ఏపీవో సంతోష్ రెడ్డి, పాల్గొన్నారు.

పద్మ దేవేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన నాయకులు



నవతెలంగాణ-మెదక్ టౌన్

ఇటీవల అమెరికా పర్యటన ముగించుకొని గురువారం మెదక్ జిల్లా పార్టీ కార్యాలయం వచ్చిన సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిని పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం ఇచ్చి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, కన్వీనర్ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కో కన్వీనర్‌లు లింగారెడ్డి, జుబేర్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, ఆర్కే శ్రీనివాస్, జయరాజ్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, నాయకులు ప్రభు రెడ్డి, సలాం, మోచి కిషన్, కిష్టయ్య, గోపాల్, శ్రీనివాస్, మధు, ఫాజిల్, మోహన్, బాలయ్య, శ్రీధర్, రాంజ, నవీన్, సుభాష్, మల్లేశం, చందు పాషా పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికైన మెదక్ విద్యార్థి



నవతెలంగాణ-మెదక్ టౌన్

తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలకు మెదక్ జిల్లా నుంచి ఎంపికైన ఏకైక విద్యార్థి సహస్ర ఎంపికయ్యారు. స్థానిక చైతన్య భారతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థి రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు సహస్ర ఎంపికైంది చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సర్వతో ముఖ ముఖాభివృద్ధికి కృషి చేస్తూ విద్యార్థులను చదువుతో పాటు అన్ని రంగాలలో ప్రోత్సాహం అందిస్తూ జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో ఎంపిక కాబడి తరువాత హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు మెదక్ జిల్లా నుంచి ఒక్కరికి మాత్రమే ప్రవేశం లభించిందని పాఠశాల యాజమాన్యం తెలిపారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికితీస్తూ అన్ని రంగాలలో తోడ్పాటునందిస్తామని చైతన్య భారతి కరస్పాండెంట్ జుబేర్ అహ్మద్, ప్రిన్సిపాల్ శ్రవణ్, వైస్ ప్రిన్సిపల్ నరేందర్ రెడ్డి, ఒక ప్రకటనలో తెలిపారు

వృద్ధ మహిళ దారుణ హత్య



నవతెలంగాణ-టేక్మాల్

మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని కాదు లూరుగ్రామంలో చోటుచేసుకుంది. శ్రీ దత్తాశ్రమంలో ఒంటరిగా నివాసముంటున్న వృద్ధురాలి మెడలో ఉన్న బంగారు గుండ్ల పై కన్నేసిన ఓ దుర్మార్గుడు ఆ గుండ్లను కాజేసేందుకు పన్నాగం పన్నాడు. మద్యం మత్తులో అర్థరాత్రి సమయంలో ఆశ్రమంలోకి చొరబడి వృద్ధురాలు అంజమ్మ (75)పై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. టేక్మాల్ మండలం కాదులూరు గ్రామానికి చెందిన దుర్గయ్య, అంజమ్మ దంపతులకు నలుగురు సంతానం ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుళ్లు. వీరిలో ఇద్దరు కుమారులు మృతి చెందారు. పెద్ద కూతురు సాలోజి పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో వివాహాన్ని జరిపించారు. అనంతరం దుర్గయ్య అంజమ్మ దంపతులు వారి శేష జీవితాన్ని ప్రశాంతంగా దైవ చింతనలో గడిపేందుకు గత 20 ఏళ్ల క్రితం కాదులూరు గ్రామా శివారులో శ్రీ దత్తాశ్రమాన్ని ఏర్పాటు చేసి అక్కడే వారి జీవితాన్ని కొనసాగిస్తున్నారు. అనారోగ్య సమస్యలతో దుర్గయ్య గత కొద్ది సంవత్సరాల క్రితం మృతి చెందారు. దుర్గయ్య మృతి అనంతరం అంజమ్మ శ్రీ దత్తాశ్రమంలోనే ఒంటరిగా ఉంటూ తన శేష జీవితాన్ని గడుపుతుంది.ఈ నేపథ్యంలోనే అంజమ్మ కూతురు అల్లుడు ఆశ్రమానికి అప్పుడప్పుడు వచ్చి అంజమ్మ యోగక్షేమలపై ఆరా తీసేవారు. తమ వద్దే ఉండాలని కూతురు అల్లుడు ప్రాధేయపడిన అంజమ్మ నిరాకరించేదని అన్నారు.ఈ క్రమంలోనే నిన్న అర్ధరాత్రి అంజమ్మ అల్లుడు తన విధులు ముగించుకొని ఆశ్రమంలో ఒంటరిగా ఉంటున్న తన అత్తగారిని రోజువారీగా భోజనం ఇచ్చి పలకరించేందుకు వెళ్లిన సమయంలో అంజమ్మ స్పృహ కోల్పోయి మిగతాజీవిగా పడి ఉండడాన్ని గమనించాడు. చీకట్లో శివకుమార్ కూడా ఉండడంతో అనుమానంతో నిలదీసేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో శివకుమార్ అంజమ్మ అల్లుడిపై కర్రతో దాడి చేసి పారిపోయాడు. ఈ విషయాన్ని పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అనంతరం నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ దారుణ ఘటనతో అంజమ్మ కుటుంబీకులు శోకసంద్రంలో మునిగిపోయారు.

శాకాహార ర్యాలీ పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రారంభోత్సవం

నవతెలంగాణ-నర్సాపూర్

పిరమిడ్ పిరుచువల్ సొసైటీస్ మూమెంట్ వారి ఆధ్వర్యంలో ధ్యాన పితామహ బ్రహ్మర్షి సుభాష్ పత్రీజీ దివ్య ఆశీస్సులతో శాఖాహార ర్యాలీ నిర్వహించారని. నిర్వాహకులు బొమ్మిడాల లక్ష్మి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధ్యానం అంటే శ్వాస మీద ధ్యాస అన్నారు. ధ్యానం వలన మానసిక శారీరక అనారోగ్యాలు ఉన్నవారందరికీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అజ్ఞానం నుంచి ఆత్మజ్ఞానం వైపు తీసుకువెళ్లే దారి అన్నారు.శివాలయం సమీపంలో గల పిరమిడ్ ధ్యాన కేంద్రం ప్రారంభించారని అన్నారు. ముఖ్య అతిథులుగా ధ్యాన గద్దర్ శ్రీ భూపతి రాజు, పిరమిడ్ సేవాదళ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సిద్దిపేట, సాయిలు మాస్టర్ బోధన్ వస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడుపతి వీరప్ప గురుస్వామి, రాములు యాదవ్, జైపాల్, సురేందర్ ఉన్నారు

గ్రామాలలో ముమ్మరంగా స్వచ్ఛదనం-పచ్చదనం

నవతెలంగాణ-మనోహరాబాద్

గ్రామాలను పరిశుభ్రంగా చేయాలనే లక్ష్యంతో చేపట్టిన స్వచ్ఛదనం; పచ్చదనం కార్యక్రమం మనోహరాబాద్ మండలంలోని గ్రామపంచాయతీలలో ముమ్మరంగా చేపడుతున్నారు. ఇందులో భాగంగా యువకులు పాలు పంచుకుని శ్రమదానం కార్యక్రమాలను చేపడుతూ గ్రామాభివృద్ధిలో పాలుపం చుకుంటున్నారు. గ్రామాలభివృద్ధే లక్ష్యంగా ప్రజలు ముందుకురావడంతో గ్రామాలు పరిశుభ్రంగా మారుతున్నాయి. మండలంలోని జీడిపల్లి గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి, కార్యదర్శి సత్యనారాయణలు గ్రామస్థుల సహకారంతో సిబ్బందితో వీధులలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి ట్రాక్టర్‌లలో తరలించారు. గ్రామంలో ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించాలని స్పెషల్ ఆఫీసర్ కృష్ణమూర్తి తెలిపారు. గ్రామంలో ఎవరు కూడా ప్లాస్టిక్ వాడకూడదని దాంతో పర్యావరణానికి హానికలుగుతుందని సూచించారు. వర్షాకాలం కావడంతో నీరు నిలువకుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలలో అవగాహన కలిగించారు. అలాగే మండలంలోని కాళ్ళాకల్‌లో కార్యదర్శి రాజు గ్రామంలోని వీదులలో తిరుగుతూ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలిగించారు. సీజనల్ వ్యాదులు ప్రభల కుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మురుగు కాల్వలలో చెత్తను వేయకుండా చెత్త సేకరణ వాహనాలలోనే వేయాలని తెలిపారు. గ్రామంలో శ్రమదానం చేసి గ్రామాన్ని పరిశుభ్రతలో ఆదర్శంగా నిలపాలని ప్రజలకు సూచించారు. అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కార్యదర్శి రాజు సూచించారు. ఈ కార్యక్రమాలు గ్రామాలలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి.



ఫీల్డ్ ఆఫీసర్ లేక ఆగిన రుణాల రెన్యూవల్స్

- ఇబ్బందులు పడుతున్న రైతులు
- పట్టించుకోని అధికారులు



నవతెలంగాణ-కొల్చారం

మండలంలోని రంగంపేటలో ఉన్న ఎస్ బీఐ బ్యాంకులో గత కొన్ని నెలలుగా ఫీల్డ్ ఆఫీసర్ లేక రుణాల రెన్యూవల్ చేయలేక కొత్త రుణాలు పొందలేక రైతులు సతమతమవుతున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ ప్రక్రియలో భాగంగా కొంత మంది రైతుల రుణాలు గతంలో రెన్యూవల్ చేయగా మరికొంత మంది రైతులు అవగాహన లోపంతో రెన్యూవల్ చేయలేకపోయారు. అయితే రుణమాఫీకి అర్హులై రెన్యూవల్ చేసిన రైతులకు వెంటనే కొత్త రుణాలు మంజూరు కాగా రెన్యూవల్ చేయలేని రైతులకు రుణాలు మంజూరు కాకపోవడంతో నిరాశ కలిగిస్తోంది. దీంతో సకాలంలో రుణాలు అందక కొందరు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు నెల రోజులు గడిచినా బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ లేకపోవడం గమనార్హం. బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంతో రుణమాఫీ కి అర్హులైన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రంగంపేట ఎస్ బీఐ బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్ ను నియమించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం

- జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, ఆవుల రాజిరెడ్డి



నవతెలంగాణ-నర్సాపూర్

రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డిలు అన్నారు. కొండపోచమ్మ భూ నిర్వాసితులు గత 26 రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షను గురువారం కాంగ్రెస్ నాయకులు రైతులకు నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండపోచమ్మ కాలువ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు అధైర్య పడవద్దని అన్నారు. భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం సరైన పరిహారం చెల్లించే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పది ఏళ్ల కాలంలో కాళేశ్వరం కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు సిద్దిపేట నియోజకవర్గ ప్రాంతానికి ఒక రేటు నర్సాపూర్ నియోజకవర్గ ప్రాంతానికి ఒక రేటు చెల్లించారని వారు మండిపడ్డారు. ప్రస్తుత మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు రైతుల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నాడని గత పది ఏళ్లలో భూ కబ్జాలతో మట్టి మాఫియాతో దగా చేశారన్నారు. ప్రజా పాలనలో రైతులందరికీ న్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని రైతులకు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, నర్సాపూర్ పట్టణ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నాయకులు రిజ్వాన్, మల్లేశం, అశోక్, రామ గౌడ్, అశోక్ గౌడ్, అజ్మత్, మణిదీప్, భీమ్ రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్ పీఎస్ఎస్‌లో అవినీతి అరికట్టాలి

- అక్రమాలను చేసిన వారిని తొలగించాలి



నవతెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ ప్రాథమిక సహకారం సంఘం చైర్మన్ యశ్వంత్ రెడ్డిపై చర్య తీసుకుని అక్రమాలను వెలికి తీయాలని పిఎసిఎస్ డైరెక్టర్లు గురువారం మెదక్ డిసిఓ కర్తకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్ మాట్లాడారు. యశ్వంత్ రెడ్డి అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు సహకార సంఘంలో అనేక అక్రమాలు అవినీతికి పాల్పడ్డారని హెచ్చరించారు. పెట్రోల్ పంపు నిర్మాణంలో పెట్రోలు డీజిల్ ఆవిరి అయిందని రూ.30 లక్షలు అవినీతి చేశారని. ఆయన ఆధారాలు చూపించారు. ట్రాన్స్‌పోర్ట్ పేరుమీద అనేక లక్షల రూపాయలు అక్రమాలు చేశారన్నారు. రైతులకు క్రాఫ్ లోను ఎల్టిలోనూ ఇచ్చే సమయంలో షేర్ అమౌంట్ పేరు మీద రూ.10,000 ఒక్కో రైతు దగ్గర నుంచి వసూలు చేశారన్నారు ఆ డబ్బులు ఏమైనా ఇప్పటివరకు సీఈఓ గానీ చైర్మన్ గానీ రైతులకు తెలియజేయడం లేదన్నారు. న్యాయవిచరణ చేపట్టి చైర్మన్ యశ్వంత్ రెడ్డి, సీఈవో వేణుగోపాల్ పై చర్య తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ సభ్యులు యూసుఫ్, నాయకులు, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సర్పని మల్లేశం విష్ణువర్ధన్ రెడ్డి, సత్యనారాయణ, సత్యం, డైరెక్టర్లు పాపయ్య నరేందర్, ఉన్నారు

పత్తిలో చీడపురుగులు నివారణ చేపట్టి అధిక దిగుబడి పొందాలి



నవతెలంగాణ-టేక్మాల్

పత్తిలో చీడపురుగులు నివారణ చేపట్టి అధిక దిగుబడిని పొందాలని వ్యవసాయాధికారి రాంప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బర్దిపూర్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రాంప్రసాద్ పత్తి పంటను సందర్శించి రైతులకు పత్తి యాజమాన్య పద్ధతుల పై అవగాహనా కల్పించారు. పత్తి పంట పై పురుగు ఉధృతిని బట్టి పేను బంక ఆశించి ఉంటే థైయోమి థాక్సమ్ 0.2 గ్రాములు లీటర్ నీటికి, తెల్ల దోమ ఆశించి ఉంటే డై ఫెన్ థా యు రాన్ 1.25 గ్రాములు లేదా స్పైరోమేసిఫెన్ 1 మి. లీ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి అని తెలియజేసారు. అదే విదంగా నీటి ముంపుకు గురి అయినా పంటకు త్వరగా కోలుకోవడానికి 19-19-19 లేదా 13-0-45 వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసుకోవాలి. నేల ద్వారా వ్యాపించే తెగులు అరికట్టడానికి 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్‌ని లీటర్ నీటికి కలిపి మొక్క మొదలు తడిచే విధంగా పిచికారి చేసుకోవాలి అని సూచించారు. ఇందులో రైతులు పాల్గొన్నారు.

వర్గీకరణ తీర్పు మాదిగల విజయం కాదు మనువాదుల విజయం

- రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్



నవతెలంగాణ-నిజాంపేట

వర్గీకరణ తీర్పు మాదిగల విజయం కాదని మనువాదుల విజయమని జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఢిల్లీ సుధాకర్ అన్నారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్ అంబేద్కర్ విగ్రహం ముందు మాల మహానాడు ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న సందర్భంలో మాట్లాడుతూ. బీజేపీ ప్రభుత్వం మాదిగలను పావుగా వాడుతున్నదిని ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు అంబేద్కర్ వాదులపై దాడి అని కొనియాడారు. విభజించు పాలించు అనే సూత్రాలకు బీజేపీ ప్రభుత్వం అనుకూలంగా తీర్పులు చేయిస్తుంది అన్నారు. క్రిమిలేయర్ ముసుగులో రిజర్వేషన్లను ఎత్తివేతకు కుట్ర చేస్తుందని బీజేపీ ప్రభుత్వంపై మండిపడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా మాల మహానాడు అధ్యక్షులు కల్లూరు సంజీవ, వెన్న రాజు, సామల అశోక్, జేల్లా ప్రభాకర్, నీరటి రాములు, ఏ చంద్రశేఖర్ ,చిప్పల నరసింహారావు, ఆసాది పురుషోత్తం, బ్యాగరి వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

- ప్రిన్సిపాల్ చక్రవర్తి

నవతెలంగాణ-చేగుంట

చేగుంట ప్రభుత్వ పాలిటెక్నిక్ 2024-25 ఏడాదికి కౌన్సిలింగ్ తరహాలో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు జరగనున్నాయని ప్రిన్సిపాల్ చక్రవర్తి తెలిపారు. పాలిటెక్నిక్ కోర్సులు మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ కోర్సులకు ప్రవేశాలకు దరఖాస్తులు ఆగస్టు నెల 9 తారీకు వరకు స్వీకరించబడతాయని తెలిపారు.

నగరంలో స్వచ్ఛదనం పచ్చదనం

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణ ఆవరణలో డీఎల్పీఓ సురేష్ కుమార్ స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం టీం ఆధ్వర్యంలో క్రీడా ప్రాంగణం ఇరువైపులా మొక్కలు నాటించారని, అలాగే దాతల సహకారంతో గ్రామస్తులంతా ఆరోగ్యంగా ఉండేందుకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసుకోవడం గొప్ప విషయమన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు లాగా వేరే గ్రామాల యువకులు కూడా ఆదర్శంగా తీసుకుని చెట్ల మొక్కలు నాటి వాటిని రక్షించుకోవాలన్నారు. ఆరోగ్య మహాభాగ్యం టీం సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జూనియర్ అసిస్టెంట్ విఠల్, గ్రామ కార్యదర్శి నర్సింలు, ఆరోగ్యమే మహాభాగ్యం టీం సభ్యులు జిపి స్వామి, జీడి తిరుపతి గౌడ్ బట్టి మహేష్, తిరుపతి, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుమల్, కారోబార్ కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నగరం గ్రామంలో గురువారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా పొదలను డోజర్ సహాయంతో తొలగించడం జరిగిందనీ గ్రామ కార్యదర్శి మహమ్మద్ అరిఫ్ హుస్సేన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటించడం జరిగిందని మండల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పచ్చదనం, స్వచ్ఛదనంపై క్విజ్ పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు మెడల్స్‌ను ఎంపీడీవో రాజిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎపీఓ శ్రీనివాస్, స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి, ఉపాధ్యాయులు వెంకటేష్, కల్పన, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గౌరవ మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ ముదిరాజ్ ఆధ్వర్యంలో సీజనల్ డిసీజెస్, కుక్కల దాడుల నుంచి ఎలా రక్షించుకోవాలో, బాల్య వివాహాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. పురపాలక సంఘ కార్యాలయంలో మెడికల్ సిబ్బంది వారిచే మున్సిపల్ శానిటేషన్ వర్కర్లకు, పట్టణ ప్రజలకు హెల్త్ క్యాంప్ నిర్వహించి మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, జిల్లా భగవాన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖాజా మోహినుద్దీన్, మేనేజర్ రఘువరన్, దుర్గయ్య, ఇంచార్జ్ ఇన్స్ పెక్టర్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు, వార్డు ఆఫీసర్లు, జవాన్‌లు పాల్గొన్నారు.

అల్లాపూర్ పాఠశాలలో..

అల్లాపూర్ పాఠశాల యందు వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం చెట్లను నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ హాజరై ముఖ్య అతిథిగా పాఠశాలలో విద్యార్థులకు స్వచ్ఛతను, పచ్చదనం మొక్కల పెంపకంపై, భవిష్యత్తులో మంచిగా చదువుకోవాలని సూచనలు చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జిల్లా భగవాన్ రెడ్డి, పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఖాజా మోహినుద్దీన్, మేనేజర్ రఘువరన్, జూన్ దుర్గయ్య, ఇంచార్జి ఇన్స్పెక్టర్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ చింతల మధు, వార్డు ఆఫీసర్లు, జవాన్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయుడు తిరుపతి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల సహకారంతో వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, కాంగ్రెస్ నాయకుడు, మున్నూరు కాపు సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహులు, గౌడ సంఘం అధ్యక్షుడు చిన్న కృష్ణ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల మన ఆరోగ్యంతో పాటు మరొకరి ఆరోగ్యం కాపాడిన వారమవుతామన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, నాటిన మొక్కలకు తమ పేర్లను పెట్టుకొని సంరక్షిస్తూ ఉండాలని వారు కోరారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం నాయకులకు విన్నవించగా సాను కూలంగా స్పందించిన నాయకులు పాఠశాలకు అవసరమైన టేబుల్ బెంచీలను గురించి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు దృష్టికి తీసుకెళ్లి వాటిని సమకూరుస్తామని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తిరుపతి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయులు జగన్నాథం, రాజు, వేణు, కడవేలు కన్వర్, శివ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ తాళ్ల స్వప్న వెంకట్ గౌడ్, అరుణ్ యాదవ్ నేరెళ్ల రాజయ్య, తాళ్ల వెంకట్ గౌడ్, పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



నవతెలంగాణ-నర్సాపూర్

గ్రామంలో పచ్చదనం పెంపొందించడంలో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సిహెచ్.శ్రీనివాసరావు అన్నారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూరు గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మాట్లాడుతూ. పరిశుభ్రత ప్రాధాన్యతను విద్యార్థులు తమ తల్లిదండ్రులకు, సమాజానికి వివరించాలని తెలియజేశారు. విద్యార్థులు, గ్రామ ప్రజలు తమ ఇంటి చుట్టుపక్కల మురికి కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. గుంతల్లో నిల్వ ఉండే నీటి ద్వారా హానికారక వ్యాధులు సంక్రమిస్తాయన్నారు జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేందుకు విద్యార్థులు శ్రమించాలన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే తమ భవిష్యత్తుకు మార్గం రూపొందించుకోవాలని ఉపాధ్యాయుడు సూర్య ప్రకాష్ రావు అన్నారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అన్ని తరగతి గదులను పరిశీలించారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ ద్వారా విద్యాబోధన చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ డీఏ ఏపీఎం గౌరీశంకర్, ఏపీఓ అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శైలజ, ఉపాధ్యాయులు నాజియా తబస్సుమ్, డా. సూర్యప్రకాశ్ రావు, యూసుఫ్ షరీఫ్, వేంకటేశ్వర రావు, మహేందర్ రెడ్డి, సురేశ్ కుమార్, సుందరయ్య అప్పల నాయుడు, బస్వరాజు, అంగన్ వాడీ కార్యకర్త మంజుల, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీసీల సత్యాగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

- మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్



నవతెలంగాణ-మెదక్ టౌన్

సమగ్ర కుల జనగణన, స్థానిక సంస్థల బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం దీక్ష కార్యక్రమాన్ని ఈనెల 10వ తారీఖు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్నట్లు బీసీ నాయకులు వెల్లడి చేశారు. ఈ సందర్భంగా బీసీ జనసభ రాష్ట్ర అధ్యక్షులు డి.రాజారాం యాదవ్ పిలుపు మేరకు బీసీ నాయకులు శ్రీకాంత్ సాగర్ ఆధ్వర్యంలో మెదక్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్ చేతుల మీదుగా బీసీల సత్యాగ్రహ దీక్ష పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని కోరారు. ఈ నెల 10వ తేదిన జరగబోయే సత్యాగ్రహ దీక్ష కార్యక్రమాన్ని, బీసీ సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని బీసీల సత్యాగ్రహ దీక్షని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డమీది కృష్ణ గౌడ్, కౌన్సిలర్ బొద్దుల రుక్మిణి కృష్ణ, బీఆర్ ఎస్ నాయకులు గోపాల్, ప్రవీణ్ గౌడ్, మోహన్ గౌడ్, మల్లారెడ్డిపేట విజయ్, శ్రీను, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై నాట్లు వేసి నిరసన



నవ తెలంగాణ - కొండపాక

కొండపాకలో రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రోడ్డు పనులు నిలిచిపోయాయి. రోడ్ అంతా మురికి, బురద మయంగా తయారయింది . అధికారులకు, నాయకులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదని పలువురు గ్రామస్తులు నిరసనకు దిగారు. గురువారం నీటి గుంతల్లో వరి నాటు వేసి నిరసన తెలిపారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో రోడ్డు పనులు మధ్యలో నిలిచిపోయి మూడేళ్ళ గడుస్తుందని గ్రామస్తులు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో కొండపాక అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి. అందులో భాగంగా రోడ్డు వెడల్పు చేయడం కోసం ఇరుపక్కల ఇండ్లను తొలగించారు. రోడ్డు పనులు మాత్రం మధ్యంతరంగా నిలిచిపోయాయి. చిరుజల్లులకే బురదమయంగా మారుతుందని అలాగే మురికి నీరు అంతా రోడ్డుపై నిలుస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డుపై నడవలేని పరిస్థితి ఏర్పడిందని వెంటనే మరమ్మతు పనులు చేపట్టాలని కోరారు. లేనిచో పార్టీలకతీతంగా ఆందోళనకు దిగుతామని తెలిపారు. కార్యక్రమంలో అంబటి బాలచందర్ గౌడ్, తుప్పుడు స్వామి, భైరోజు నర్సింహాచారి, మంతెన నాగార్జున, మంచాల యాదగిరి, చెన్న రమేష్, తిప్పారం హరీష్ గౌడ్, తుపాకుల శేఖర్, మంచాల బాలకిషన్, మంచాల మల్లేశం తదితరులున్నారు.

మున్సిపాలిటీలో ఉన్న కోనో కార్పస్ చెట్లను తొలగించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట మున్సిపాలిటీలో ఉన్న కోనో కార్పస్ చెట్లను తొలగించాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరినట్లు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్, రాష్ట్ర కార్యదర్శి కర్రోళ్ల రవిబాబులు తెలిపారు. గురువారం మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ ప్రేరణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజా ఆరోగ్యానికి, జీవ వైవిధ్యానికి ప్రమాదకరమైన కోనో కార్పస్ చెట్లను తొలగించి, వాటి స్థానంలో ఆరోగ్యాన్ని, ఆహ్లాదాన్ని ఇచ్చే ఇతర మొక్కల్ని నాటాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాలు కోనో కార్పస్ చెట్లను తొలగించే విషయంలో నిర్ణయాలు తీసుకోన్నారు. పట్టణంలో దోమల బెడద ఎక్కువ అయిందని, సీజనల్ విష జ్వరాలు పెరిగే ఆస్కారం ఉన్నందున, దోమల మందులు పిచికారి చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు చందు, ప్రధాన కార్యదర్శి యాదగిరి, నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

విద్యాదరి క్షేత్రం వద్ద చోరీకి విఫల యత్నం

- వేలిముద్రల నమూనాలు సేకరించిన పోలీసులు

నవతెలంగాణ-వర్గల్



వర్గల్ విద్యాదరి క్షేత్రం వద్ద దుండగులు చోరీకి విఫల యత్నం చేశారు. ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు, ఆలయ కమిటీ సభ్యులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం అర్ధరాత్రి దాటాక ప్రధాన ఆలయ సమీపంలోని ఎడమవైపున ఉన్న ద్వారం ధ్వంసానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ముందుగా వెలుతురు రాకుండా సమీపంలోని లైట్లు ఆర్పి వేయడంతో పాటు సీసీ కెమెరాల కేబుల్ వైర్ తొలగించారు. ప్రధాన ఆలయంలోకి ప్రవేశించేందుకు తాళం కప్ప, అర్దండి పగలగొట్టిన దుండగుల అలజడిని గుర్తించిన సెక్యూరిటీ సిబ్బంది, నిఘా కమిటీ సభ్యులు గౌరారం పోలీసులకు సమాచారం చేరవేశారు. దీంతో వారు అక్కడికి చేరుకోగానే వెంట తెచ్చుకున్న కత్తిని అక్కడే వదిలేసి పారిపోయారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు క్లూస్ టీం రప్పించి వేలిముద్రలను సేకరించగా, సీసీ ఫుటేజ్‌లో నిక్షిప్తమైన దుండగుల చిత్రాలతో గౌరారం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. సంఘటన స్థలాన్ని సీఐ మహేందర్ రెడ్డి, ఎస్సై కరుణాకర్ రెడ్డి పరిశీలించారు. ఈ సంఘటనలో నలుగురు దొంగలు పాల్గొన్నట్లు భావిస్తుండగా, ముఖానికి ముసుగులు ధరించి ఆలయ సమీపంలో కనిపించిన సీసీ ఫుటేజ్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు
- మర్కుక్ ఎస్ఐ దామోదర్

నవతెలంగాణ-మర్కుక్



ప్రతిరోజూ ఏదో ఒకచోట జరుగుతున్న సైబర్ మోసాలతో ప్రజలందరూ అప్రవ ఎత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనుందని, గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల జోలికి వెళ్ళోద్దని మర్కుక్ ఎస్ఐ ఓ.దామో దర్ అన్నారు. మండల పరిధిలోని పారుతూ గ్రామంలో సైబర్ క్రైమ్ అవగాహనా కార్యక్రమం నిర్వహిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రోజుకు మూడు, నాలుగు చోట్ల సైబర్ క్రైమ్ మోసాలు జరుగుతున్నాయన్నారు. లింక్స్, ఓటీపీ, ట్రేడింగ్, ఇన్వెస్ట్మెంట్ వంటి పలు సైబర్ మోసాలకు గురవుతున్నట్టు చెప్పారు. వచ్చిన లింక్స్ గానీ, ఓటీపీకి గానీ స్పందించొద్దన్నారు. సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉంటూ తల్లిదండ్రులతో పాటు తెలిసిన వాళ్ల అందరికీ ఇలాంటి మోసాలపై అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలన్నారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించినట్లయితే, ఎవరన్నా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు డిపార్ట్మెంట్ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. గ్రామస్థులు, తదితరులున్నారు.

పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రికి ఘన నివాళి

- జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, సీపీఐ(ఎం) పార్టీ మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు అమర జీవి కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య మృతికి సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సంతాపం ప్రకటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్ మాట్లాడుతూ బుద్ధదేవ్ భట్టాచార్య మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటని అన్నారు. ఆయన యువజనుడిగా ఉన్నప్పటి నుంచి కమ్యూనిస్టు ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. సుదీర్ఘకాలంపాటు మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. 2000 నుంచి 2011 వరకు ముఖ్యమంత్రిగా పశ్చిమబెంగాల్‌కు సేవలందించారని వివరించారు. ఆ రాష్ట్ర అభివృద్ధి కోసం విశేష కృషి చేశారని చెప్పారు. యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి, పరిశ్రమలను నెలకొల్పడానికి క్రియాశీలకపాత్ర పోషించారని అన్నారు. ఆయన మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, చొప్పరి రవికుమార్, జాలిగపు శిరీష, జిల్లా నాయకులు గొర్రె శ్రీనివాస్, రవీంద్ర చారి, కొండం సంజీవ్ కుమార్, వంగ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ బెల్ట్ షాప్‌పై టాస్క్ ఫోర్స్ పోలీస్‌ల దాడి

- 18 లీటర్ల మద్యన్ని స్వాధీనం

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలోని పందిళ్ళ గ్రామంలో అక్రమంగా నడిపిస్తున్న బెల్ట్ షాప్ పై బుధవారం రాత్రి టాస్క్ ఫోర్స్ పోలీస్‌ల దాడి చేసి అక్రమంగా నిర్వహించిన 18 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. బొమ్మగాని యెల్ల గౌడ్ తన కిరాణా షాప్‌లో ఎలాంటి ప్రభుత్వం అనుమతి లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన బీర్లు, విస్కీ బాటిల్‌లు, లిక్కర్ బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్‌లు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో అక్రమ వ్యాపారాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, బెల్ట్ షాపులు నడిపిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాలలో,పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా, పీడీఎస్ రైస్ అక్రమంగా దాచి పెట్టిన, బెల్ట్ షాపులు నడిపిన, గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంటాయ ఎన్నారు.

చేర్యాలలో పీజీ కళాశాల ఏర్పాటు చేయాలి

- చేర్యాల ప్రాంతంలో పేరుకుపోయిన విద్యారంగ సమస్యలు
- ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాలలో పీజీ కళాశాల ఏర్పాటు చేసి చేర్యాల ప్రాంతంలో పేరుకుపోయిన విద్యారంగ సమస్య లను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేర్యాల పట్టణ కేంద్రంలో గురువారం ఎస్ఎఫ్ఐ డివిజన్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ చేర్యాల ప్రాంతంలో విద్యారంగ సమస్యలను వాటిని పట్టించుకునే నాధుడు లేకుండా పోయారని విమర్శించారు. చేర్యాల పట్టణ కేంద్రానికి చివరన ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలను పట్టణ కేంద్రంలోకి తీసుకురావాలని, మద్దూరు, దూలిమిట్ట మండల కేంద్రాలలో మూత పడ్డ విద్యార్థుల వసతి గృహాలను తెరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ చేర్యాల డివిజన్ అధ్యక్షుడిగా మైసంపల్లి రాహుల్, కార్యదర్శిగా తాడూరి భరత్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఆముదాల రంజిత్ రెడ్డి డివిజన్ నాయకులు రాకేష్ రెడ్డి, బండి అరవింద్, గొర్రె మధు, ప్రశాంత్, విక్రం రాజు, హారిక తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి

- మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య









నవతెలంగాణ-జగదేవ్‌పూర్

గ్రామపంచాయతీ కార్మికులకు పెండింగ్లో ఉన్న జీతాలు ఇవ్వాలని, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని సీఐటీయూసిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని గురువారం డిమాండ్ చేశారు. జగదేవ్‌పూర్ మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో సుమారు 8 గ్రామాల్లో జీతాలు పెండింగ్లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని, వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని వాటిని అమలు చేయాలని కోరారు. కార్మికులందరికీ ఈఎస్ఐ, పీఎఫ్ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలనీ 60 ఏళ్ళ నిండిన కార్మికులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం చేయాలని అన్నారు. అలాగే రూ. 10 లక్షలు బీమా సౌకర్యం కల్పించాలని, అకస్మాత్తుగా ఎవరైనా మరణిస్తే చావు ఖర్చులు రూ.30 వేలు పెంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు యాదగిరి, కిష్టయ్య ,అనిల్, అర్జున్, మధు, స్వామి, బాబు, భూషణం, సాయిలు, బిక్షపతి, యాదగిరి, గంగవ్వ, విజయ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు ఆనగోని పర్శరాములు గౌడ్ డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో నంగునూరు మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఒక రోజు సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు పర్శరాములు గౌడ్ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు అధికారంలోకి వచ్చాక తెలంగాణ గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచిందని అన్నారు. వర్షాకాలం అసెంబ్లీ సమావేశాల్లో గ్రామ పంచాయతీ కార్మికుల కోసం ప్రభుత్వం ఏమి చర్చించకుండానే ముగించిందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పుడైనా గ్రామపంచాయతీ కార్మికులుగా గుర్తించి నెలకు రూ.18 వేలు జీతాలు పెంచుతూ, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి, జీవో 60 నీ అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం వంటావార్పు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండలం సీఐటీయూ అధ్యక్షులు దేవులపల్లి రాజమౌళి, ఉపాధ్యక్షులు పిల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి చిట్యాల కనకయ్య, జీడికంటి కనకవ్వ, బాల్ నర్సమ్మ ,పోశవ్వ, అంకన పర్శరాములు, దుబ్బుల శేఖర్, దండం యాదగిరి, మల్లమారి బలరాం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కొండపాక

గ్రామ పంచాయతీలలో వివిధ విభాగాలలో రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు పెట్టిన మల్టీ పర్పస్ విధానం వద్దని, కేవలం రెగ్యులర్ ముద్దని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య అన్నారు. గురువారం ఒక్క రోజు సఫాయి బంద్ సందర్భంగ తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కార్మికులు ఎవరి పనులు వారికే ఉండేదని బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అట్టి విధానాన్ని తొలగించి మల్టీ పర్పస్ అనేది తీసుకొచ్చిందని దీంతో శానిటేషన్ కార్మికులతో బలవంతంగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌లు నడిపించగా బోల్తాలు పడి కార్మికులు మరణించారని అట్టి కార్మికుల కుటుంబాలకు ఎటువంటి పరిహారం కానీ న్యాయం జరగలేదని. నాటి పాలకులు చేయలేదని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే న్యాయం చేస్తామని చెప్పి నేటికీ న్యాయం చేయలేదని అన్నారు. ప్రభుత్వమే నేరుగా వేతనాలు కార్మికుల అకౌంట్లలో వేయాలని డిమాండ్ చేశారు. మరణించిన ప్రతి కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలన్నారు. కారోబార్‌లను, బిల్ కలక్టర్‌లను, జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోషన్‌లు ఇవ్వాలని, వారసత్వ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వైరల్ జ్వరాలతో ఇంటికే పరిమితమైన కార్మికులకు ఖర్చులు ప్రభుత్వమే భరించాలని కోరారు. పని చేస్తున్న వారందరినీ తీర్మానాలతో సంబంధం లేకుండా పర్మినెంట్ చేయాలని, అనారోగ్య బాధితులకు తక్షణ సాయం కింద పది వేల రూపాయలు ఇవ్వాలని, పౌష్టికాహారం అందించాలని, కోరుతూ నేడు సఫాయి బంద్ జరిగిందని తెలిపారు. ఇంతటితో ఈ పోరాటం ఆగదని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు నిరసన కార్యక్రమాలు చేపట్టవలసిన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు బర్మ కొమురయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు పల్లే శ్రీనివాసు, జాలిగామ ప్రభాకర్, కుకునూరు పల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు భోగి సాయికుమార్ ఫోటోల నరహరి గడ్డల మల్లవ్వ, దున్నమనేమ్మ గొడుగు నారాయణ, కొండపాక, కుకునూరుపల్లి మండలాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

పంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి తునికి మహేష్ అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలపై రాష్ట్రంలోనే 12,769 గ్రామపంచాయతీలలో 52 వేల మంది కార్మికులు మల్టీపర్పస్ వర్కర్ తో పనిచేస్తున్నారు. గత ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ పేరుతో తీసుకొచ్చిన విధానం వల్ల నైపుణ్యం లేని పనులు చేయటం వలన విద్యుత్తు స్తంభాలెక్కిన కార్మికులు, ట్రాక్టర్ నడిపిన కార్మికులు అనేకమంది చనిపోవడం జరుగుతుంది. గత ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని తరగతుల ఉద్యోగులకు వేతనాల గుర్తించింది కానీ గ్రామ పంచాయతీ కార్మికలను విస్మరించింది. రాష్ట్రంలో మల్టీ పర్పస్ వర్కర్ విధానం పూర్తిగా రద్దు చేయాలని తదితర డిమాండ్లను పరిష్కారం చూపాలని కోరుతూ సిద్దిపేట జిల్లా పరిషత్ కార్యాలయం ఎదుట సఫాయి బంద్ పేరిట ఒక్కరోజు సమ్మెను నారాయణరావుపేట, సిద్దిపేట అర్బన్, రూరల్ గ్రామ పంచాయతీ కార్మికులు చేశారు. ఈసందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి తునికి మహేష్ మాట్లాడుతూ పంచాయతీ ఉద్యోగులకు మున్సిపల్ ఉద్యోగుల వలె జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని అనేక ఆందోళన పోరాటాలు ఛలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించామని రాష్ట్ర ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోగా కార్మికులను నిర్బంధిస్తూ అరెస్టులు చేశారని, తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించిందని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాక గత ఏడు నెలల కాలంలో పంచాయతీరాజ్ శాఖ మాత్యులు దనసరి అనసూయ సీతక్కని, ప్రిన్సిపల్ సెక్రటరీని, కమిషనర్‌ని అనేకమార్లు సమస్యల పరిష్కరించాలని వినతి పత్రాలు సమర్పించామని తెలిపారు. ఇట్టిసమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎటువంటి స్పందన రానందున ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో ఒక్కరోజు సమ్మె సఫాయి బందు పేరుతో నిర్వహించామని తెలిజేశారు. జిల్లా కోశాధికారి రాజనర్సు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బకాయి పడిన పెండింగ్ వేతనాలను మొత్తం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పర్మినెంట్ కనీస వేతనాలు అమలు చేయాలని జీవో నెంబర్ 51ని సవరించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం రెండో పీఆర్‌సీలో పంచాయతీ ఉద్యోగులను పరిగణలోకి తీసుకోవాలని జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లింపులు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శి నియమించాలని అందులో పనిచేస్తున్న ఇతర సిబ్బందిని వారి అర్హతలను బట్టి పరిగణలోకి తీసుకోవాలని. రూ.10 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలని ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.20 లక్షల చెల్లింపులు చేయాలని, పంచాయతీ ఉద్యోగ కార్మికులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు శంకరయ్య, శ్రీకాంత్, మహేందర్, పంచాయితీ కార్మికులు పాల్గొన్నారు

కల్లు గీత కార్మికులు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి

- కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్



నవతెలంగాణ-మద్దూరు

కల్లు గీత కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని కేజీకేఎస్ జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. మద్దూరు మండల కేంద్రంలోని ఎల్లమ్మ గుడి సంఘం మండల అధ్యక్షులు పోతుగంటి లింగం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 5 లక్షల కుటుంబాలు కల్లు గీత వృత్తిపై ఆధారపడి ఉన్నాయని, వారి సమస్యలు పరిష్కారం కోసం ఏ ప్రభుత్వాలు కూడా సంపూర్ణ ప్రయత్నలు చేస్తలేవు అని, వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని, వారికి వాగ్దానాలు ఇవ్వడం వరకే పరిమితం అవుతున్నారని, అభివృద్ధి కోసం సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించకపోవడం వృత్తి రక్షణకు ఆధునీకరణ చేయకపోవడంతో కల్లుగీత వృత్తిలో గీత కార్మికులు క్రమంగా తగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కల్లు గీత కార్మికుల సంక్షేమ కోసం అనేక ఉద్యమాలు చేసి కల్లు గీత కార్మిక సంఘం నాయకులు కొన్ని హక్కులను సాధించరని అన్నారు. వాటిని కాపాడుకుంటూ కల్లుగీత వృత్తి రక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం, ప్రభుత్వం అధిక నిధులు విడుదల చేయడం కోసం, ఆధునికరించడం కోసం, భవిష్యత్తులో గీతా కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. అందుకు వృత్తి రక్షణ కోసం గీత కార్మికుల అభివృద్ధి కోసం పనిచేసి అమరులైన ఆమరుల స్ఫూర్తితో సంఘం ముందుకు వెళుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గీత కార్మికులందరికీ ప్రతి కుటుంబానికి రూ.2 లక్షల సబ్సిడీ రుణం ఇవ్వాలని అన్నారు. ప్రతి గీత కార్మికుడికి ఉచితంగా సేఫ్టీ మోకులు ఇవ్వాలని, గీత కార్మికుల పెన్షన్ రూ.5వేలకు పెంచి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశం అనంతరం ఎల్లమ్మ గుడి నుంచి మండల కేంద్రలో ప్రధాన వీధుల గుండా అమరవీరుల శాంతి స్తూపం వరకు బైక్ ర్యాలీ తీశారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు అనగోని నర్సింలు, మద్దూరు మండల అధ్యక్షులు పోతుగంటి లింగం, దుల్మిట్ట మండల అధ్యక్షులు కొల సత్తయ్య, ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి కనకయ్య, బొమ్మగోని శివయ్య, బండి నర్సింలు, కూరేళ్ల శంకరయ్య, గుండెగోని మల్లేశం, బండి బాలయ్య, కూరేళ్ల బాలయ్య, కూరేళ్ల మల్లేశం, బురుగు సాయిలు, రాజు, పరమేష్, రాకేష్, గణేష్, రామచంద్ర, పాల్గొన్నారు

ఘనంగా పండుగ సాయన్న జయంతి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం ముదిరాజ్ సంఘము ఆధ్వర్యంలో ప్రజావీరుడు (రాబిన్ హుడ్)పండుగ సాయన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. సాయన్న చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జేఏసీ హుస్నాబాద్ నియోజకవర్గం కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్ర అంటేనే ఆధిపత్య వ్యతిరేక పోరాటాల చరిత్ర అన్నారు. సాయన్న పెద్దలను కొట్టి, పేదలకు పంచిన వీరుడని,పేదలకు కూడు, గూడు, గుడ్డను అందించిన వీరుడని కొనియాడారు. పండగ సాయన్నను ప్రజలు రాబిన్ హుడ్‌గా పిలుచుకున్నారని అన్నారు. భారత స్వాతంత్ర సంగ్రామంలో జరిగిన తిరుగుబాటు, ఉద్యమాలలో తెలంగాణ పోరాటయోధుల చరిత్రను కనుమరుగు చేయడం దురదృష్టకరం అని అన్నారు. ముదిరాజ్ సంఘము నాయకులు కాశబోయిన రవి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కవి అందేశ్రీ రచించిన రాష్ట్ర గీతంలో పండుగ సాయన్న పోరాటాలను ప్రస్థావించడం శుభపరిణామం అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల చరిత్ర ఆలస్యంగా నైన ప్రపంచానికి తెలియడం మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో కోహెడ కొమురయ్య, సీపీఐ రాష్ట్ర నాయకులు గడిపే మల్లేష్, గంపల శ్రీనివాస్, నాంపల్లి సమ్మయ్య ముదిరాజ్ సంఘ నాయకులు అన్నబోయిన సుందరయ్య, మాజీ ఎంపీటీసీ వేముల శ్రీనివాస్, బైరి శ్రీనివాస్, కేశవేణి రమేష్, కాశబోయిన రాములు, చెరుకు వెంకన్న, అబ్బరబోయిన కొమురయ్య, ముద్రవేణి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీటీ ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కరిస్తాం

- 5,600 పీఎస్ హెచ్‌ఎం పోస్టులు మంజూరి చేయిస్తాం
- గజ్వేల్‌లో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి



నవతెలంగాణ- గజ్వేల్

విద్యా వ్యవస్థలో ప్రాథమిక విద్యారంగం అతి ముఖ్యమైనదని ప్రాథమిక పాఠశాలలు పటిష్టంగా ఉంటేనే ఉన్నత విద్య బలోపేతం అవుతుందని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి అన్నారు. గురువారం గజ్వేల్‌లో నిర్వహించిన పీఆర్‌టీయూ సభ్యత్వ కార్యక్రమం ఆయన పాల్గొన్నారు. గజ్వేల్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఊడెం వేమారెడ్డి తీగుళ్ల లింగం నిర్వహించిన ఆధ్వర్యంలో కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ముఖ్యమంత్రికి పీఆర్పీ పక్షాన ప్రాతినిత్యం చేశామని త్వరలోనే 11 జీవోలు సవరించి ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులు పదివేలకు పెంచి బీఈడీ అర్హత కలిగిన ఉపాధ్యాయులకు కూడా పీహెచ్ఎస్ఎం పదోన్నతులు ఇప్పిస్తామని అన్నారు. మౌలికంగా ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామని తెలిపారు. గతంలో దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎల్ఎఫ్ఎల్ పోస్టులు ప్రభుత్వాన్ని ఒప్పించి మంజూరు చేయించింది. పీఆర్టీయూ సంఘం అని ఫిజికల్ సైన్స్, ఇంగ్లీష్ పోస్టులు సృష్టించి వేల మంది ఎస్జీటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇచ్చుడానికి కృషి చేసిన సంఘం పీఆర్టీయూ అని అన్నారు. రాష్ట్ర సంఘంతో కలిసి ముఖ్యమంత్రికి పీఎస్‌హెచ్ఎం పోస్టుల మంజూరు గురించి ప్రాతినిత్యం చేశామని సోమశిలలో 33 జిల్లాల పీఆర్టీయూ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ప్రథమ ప్రాధాన్యంగా పీఎస్‌హెచ్ఎం పోస్టుల మంజూరు గూర్చి తీర్మానం చేశామని గజ్వేల్ మండల ఎస్జీటీ ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ సిద్దిపేట జిల్లా శాఖ అధ్యక్షులు ఆదరాసుపల్లి శశిధర్ శర్మ, గజ్వేల్ మండల శాఖ అధ్యక్షులు ఊడెం వేమామారెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగుళ్ల లింగం, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కే నరసింహారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకరాజు, రాష్ట్ర కార్యదర్శులు పి. శ్రీనివాసరావు, బి పోచయ్య గౌడ్, నోరి భాస్కర్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం సరిగ్గా నిర్వహించడం లేదు

- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ



నవతెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయకుండా సిద్దిపేటలో బీఆర్ఎస్ మునిసిపల్ చైర్మెన్ మంజుల తుతు మంత్రంగా చేస్తున్నారని నియోజవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి పూజలహరి కృష్ణ అన్నారు. సిద్దిపేట కాంగ్రెస్ నియోజవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్, 7వ వార్డ్ కౌన్సిలర్ శ్రీదేవి బుచ్చిరెడ్డి స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ పట్టణంలో పరిశుభ్రంగా ఉంచేందుకు సీఎం రేవంత్ రెడ్డి స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం చేపట్టారని అన్నారు. కానీ మున్సిపల్ పరిధిలో ఈ కార్యక్రమాన్ని సరిగా నిర్వహించడం లేదని అన్నారు. మున్సిపల్ అధికారులు కూడా కార్యక్రమంలో పాలుపంచుకోవడంలేదని, అధికారులు సిబ్బంది తీరు మార్చుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి ఎలాంటి బిల్లులు చెల్లించవద్దని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పథకాల్లో మున్సిపల్ కౌన్సిలర్ సభ్యులు కొందరికి నచ్చడం లేదని, అలాంటప్పుడు వాళ్ళు తప్పుకోవాలని అన్నారు. మున్సిపల్ చైర్మెన్ మంజుల ఇప్పటికైనా ప్రభుత్వం చేపడుతున్న పథకాలను విజయవంతంగా నిర్వహించేలా చొరవ తీసుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. మంజుల భర్త రాజనర్సు కావాలనే కార్యక్రమాలు జరగకుండా అడ్డుపడుతున్నారని, అలాంటప్పుడు మున్సిపల్ చైర్మెన్ పదవికి మంజుల చేత రాజీనామా చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, గోపికృష్ణ, మంద పాండు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం

- ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో గురువారం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం వైభవంగా నిర్వహించారు. పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎఫ్‌డీసీ చైర్మెన్ ప్రతాప్ రెడ్డి, పెద్దమ్మ తల్లి విగ్రహ దాత ఆర్యవైశ్య సీనియర్ నాయకులు కొమురవెళ్లి సుధాకర్. అనంతరం వారు మాట్లాడుతూ పెద్దమ్మతల్లి ఆశీర్వాదంతో అందరూ బాగుండాలని, సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని, అందరూ సంతోషంగా ఉండాలని పెద్దమ్మ తల్లిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ నిమ్మ రమేష్, లయన్ దొంతుల సత్యనారాయణ, ముదిరాజ్ కులస్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీ అమలుకు కొర్రీలు పెట్టిన సర్కార్

నవతెలంగాణ-గజ్వేల్

- ఎఫ్‌డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, రుణమాఫీకి 33 కొర్రీలను పెట్టిందని ఎఫ్‌డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి మండిపడ్డారు. గురువారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతుకు షరతులు లేకుండా గతంలో రుణమాఫీ చేసినట్లు గుర్తు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాత్రం షరతులు పెట్టి బ్యాంకుల చుట్టూ రైతులను బ్యాంకుల చుట్టూ తిప్పుతున్నారన్నారు. రైతులకు రైతు పెట్టుబడి సహాయం రైతుబంధు, రైతు భరోసా రూ.15వేలు, కౌలు రైతులకు కౌలు భరోసా రూ.12వేలు ఎక్కడ అని ప్రశ్నించారు. రైతుబంధు సొమ్మును రైతు రుణమాఫీకి మళ్లించి రైతులకు ఇప్పటివరకు రైతుబంధు ఇవ్వలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో రైతాంగం అప్పులు చేసి నాట్లు వేసుకుంటే ఇప్పటివరకు కనీసం రైతులకు రైతు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి ఇవ్వవలసిన రూ.15వేలను రైతుల ఖాతాలో ప్రభుత్వం జమ చేయలేదని విమర్శించారు. ఆంక్షలతో కూడిన రైతు రుణమాఫీతో రైతులు తల్లడిల్లుతున్నారని మండిపడ్డారు. ఒక ఇంట్లో ఎంత మంది రైతులు ఉన్న రైతు రుణమాఫీని రెండు లక్షల వరకు చేయాలని డిమాండ్ చేశారు. ఒకే ఇంట్లో ఒకరికే రైతు రుణమాఫీ చేసి ప్రభుత్వం చేతులను దులుపుకుంటున్నదని

పరిసరాల పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలి



- జిల్లా పంచాయతీ అధికారి దేవకీ దేవి

నవతెలంగాణ-నంగునూరు

వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి దేవికీ దేవి పేర్కొన్నారు. గురువారం నంగునూరు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో స్వచ్ఛదనం-పచ్చదనం నాల్గో రోజు కొనసాగింది. పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రత్యేక అధికారులు ఆధ్వర్యంలో చేపట్టారు. తడి చెత్త, పొడి చెత్త, చేతుల శుభ్రత, నీటి నిలువలు తదితరు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జేపీ తండా గ్రామంలో మండల ప్రత్యేక అధికారి దేవికి దేవి పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందుతుందా అంటూ ఆరా తీశారు. గతంలో జరిగిన అభివృద్ధి పనులు, హరిత హారం కింద రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు బాగున్నాయంటూ గ్రామ మాజీ సర్పంచ్ బిక్షపతి నాయక్ ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బి.లక్ష్మప్ప, విద్య, వైద్య, ఈజీఎస్, ఐకేపీ, ఐసీడీఎస్, గ్రామ పంచాయతీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



- ఏసీడీపీఓ రమాదేవి

నవతెలంగాణ-సిద్దిపేట

బాలింతలకు, గర్భిణీలకు, చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఏసీడీపీఓ రమాదేవి మహిళలకు సూచించారు. అంబేద్కర్ నగర్ సెక్టార్ లింగారెడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలం మూలంగా చిన్నారులను తల్లులు జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. దోమలు లేకుండా జాగ్రత్త పడాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఛాయాదేవి, సూపర్వైజర్ వసంత, స్వప్న, హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం, ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, తదితరులు పాల్గొన్నారు.

సఫాయి కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లారపు తిరుపతిరెడ్డి

నవతెలంగాణ-చిన్నకోడూరు



గత 8నెలలుగా గ్రామ పంచాయతీ సఫాయి కార్మికులకు వేతనాలు చెల్లించకుండా వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారనీ, వెంటనే సఫాయి కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లారపు తిరుపతి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సఫాయి కార్మికుల సమస్యల పరిష్కారానికై నేటి రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా ఎంపీడీఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు కనీసం కుటుంబ నిత్యావసర వస్తువులు, పాఠశాల ఫీజులు కట్టలేని దయనీయ స్థితిలో జీవనం గడుపుతున్నారనీ అన్నారు. కార్యక్రమంలో బాలయ్య, సంతోష్, రవీందర్, రాములు, యాదగిరి, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పోసాన్‌పల్లిలో భూ సమస్యను పరిష్కరించాలి

నవతెలంగాణ-కొమురవెల్లి



పోసాన్ పల్లి గ్రామంలో భూ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కొమురవెల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు అనంతరం ఎమ్మార్వో లక్ష్మీనారాయణకు వినతిపత్రం అందించారు. మాట్లాడుతూ పోసాన్ పల్లి గ్రామంలోని 192 సర్వే నంబర్ లో బేస్తా కులస్తుల ఉమ్మడి భూమి ఉందని ఇందులో కొంత భూమిని ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వానికి ఇచ్చామని తెలిపారు. మిగిలిన భూమిలో రెవెన్యూ అధికారులు అవకతవకలు చేసి ఇతరులకు తమ సర్వే నంబర్‌లో డాటా కరెక్షన్ ద్వారా పట్టా పాస్ బుక్కులు ఇచ్చారని తెలిపారు. భూ సర్వే నిర్వహించి తమకు న్యాయం చేయాలని ఎమ్మార్వో కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు ఉన్నారు

వాయనాడ్ బాధితుల కోసం విరాళాల సేకరణ

నవతెలంగాణ-చేర్యాల



కేరళ రాష్ట్రం వయనాడ్‌లో వరద బాధితుల సహాయార్థం కోసం చేర్యాల పట్టణంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో గురువారం విరాళాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ మాట్లాడుతూ వరదలు, కొండచరియలు విరిగి పడి వందలాది మంది ప్రాణాలను కోల్పోయారని, ఇది హృదయ విదారకమైన సంఘటన అని ఆవేదన వ్యక్తం చేశారు. దీన పరిస్థితిని ఎదుర్కొంటున్న వయనాడ్ ప్రకృతి విపత్తు బాధితులను ఆదుకోవడం మన సమిష్టి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఈరి భూమయ్య, జంగలి యాదగిరి, పొన్నబోయిన మమత, మల్లం అంజయ్య, గూడెపు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

బాల్యం చదువు భవిష్యత్తుకు పునాది

నవతెలంగాణ-మర్కుక్



బాల్యంలో చదివిన చదువే భవిష్యత్తుకు పునాది అని, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు మంచి సృజనాత్మకత, క్రమశిక్షణ కలిగి ఉంటారని సీరో ఫార్మా కంపెనీ డైరెక్టర్ మదుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కర్కపట్ల గ్రామంలో గల మండల ప్రాథమికోన్నత పాఠశాలలో సీరో ఫార్మా కంపెనీ సీఈవో డా.క్యాథిరెడ్డి గోవర్ధన్ రెడ్డి (కెజీఆర్) జన్మదినం సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పలకలు, నోటు పుస్తకాలు, పెన్నులు,స్వీట్లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మా కంపని సిబ్బంది ఎస్.గణేష్, ప్రధానోపాధ్యాయులు ఎం.మల్లేశం,ఉపాధ్యాయులు బలరాం, వహిదబేగం, నర్సింలు, రామచంద్రం, విజయలక్ష్మీ, నవనీ, విద్యార్థులు, తదితరులున్నారు.

తెలంగాణ సాంప్రదాయానికి పునాది వేసిన కేసీఆర్

నవతెలంగాణ- గజ్వేల్



గ్రామీణ ప్రాంతంలో తెలంగాణ సాంప్రదాయానికి సంస్కృతికి మాజీ సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని ఎఫ్డీసీ మాజీ చైర్మెన్ వంటేరు ప్రతాపరెడ్డి గుర్తు చేశారు. గురువారం గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 ముందు గ్రామీణ ప్రాంతంలో గ్రామీణ దేవతలకు పెద్ద ప్రాధాన్యత లేదని కేసీఆర్ వచ్చిన తర్వాతనే ప్రతి పల్లెలో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన గుర్తు చేశారు. అంతేకాకుండా దేవాలయాల అభివృద్ధి కూడా నిధులు మంజూరు చేసిన ఘనత గత ప్రభుత్వానికి ఉందని అన్నారు. పెద్దమ్మ తల్లి దీవెనలతో మళ్లీ భారత రాష్ట్ర సమితి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

నిబద్ధతతో ఉండడమే అధికారుల పాత్ర


నవతెలంగాణ-అక్కన్నపేట



అధికారులంతా నిబద్ధతతో పని చేయాలని ఆర్డీఓ రామ్మూర్తి అన్నారు. గురువారం అక్కన్నపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో అన్ని శాఖల అధికారులతో ఆర్డీఓ రామ్మూర్తి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అద్దె భవనాలలో నడుస్తున్న అన్ని శాఖల కార్యాలయాల జాబితాను తయారు చేసి నివేదిక అందజేయాలని అన్నారు. స్థలం విషయంలో ఏదైనా సమస్య ఉంటే తహసీల్దార్ దృష్టికి తీసుకోవచ్చి, పరిష్కరించుకోవాలని అన్నారు. మండలంలో ఏదైనా పోస్టులు భర్తీ కాకుండా ఖాళీగా ఉంటే జాబితాను మంత్రి కార్యాలయంలో అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో 315 ప్రకారం జంతు జనన నియంత్రణలో భాగంగా, వీధి కుక్కలకు ఆపరేషన్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అనంతరెడ్డి, మండల అభివృద్ధి అధికారి జయరాంలతో, పాటు వివిధ శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన శ్రీవాణి విద్యార్థులు

నవతెలంగాణ-సిద్దిపేట



38 జాతీయ షోటో కాన్ కరాటే ఛాంపియ న్షిప్ 2024 టోర్నమెంట్ నల్గొండ జిల్లా నకిరేకల్ టౌన్‌లో నిర్వహించిన కరాటే పోటీల్లో తమ విద్యార్థులు పథకాలు సాధించినట్లు శ్రీవాణి స్కూల్ (భారత్ నగర్) డైరెక్టర్ సత్యము తెలిపారు. గురువారం ఆయన మాట్లా డుతూ జి .రాహుల్(7వ తరగతి) సిల్వర్ మెడల్, బి .నా విలన్ (7వ తరగతి) గోల్డ్ మెడల్, మాన్వి 8 వ తరగతి గోల్డ్ మెడల్, బి. శ్రీ చరణ్ (7 వ తరగతి) సిల్వర్, కె.ఈశ్వర్ సాయి (7వ తరగతి)కాపర్ మెడల్, ఎమ్.హేమంతి (7 వ తరగతి)గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, ఎమ్.చేమంతి (8 వ తరగతి) గోల్డ్ మెడల్, కాపర్ మెడల్స్ వివిధ విభాగాలలో కైవాసం చేసుకున్నారనీ తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల పైన ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృపాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

గౌరారం ఎస్సైగా కరుణాకర్ రెడ్డి నియామకం

నవతెలంగాణ-వర్గల్



మండలంలోని గౌరారం పోలిస్టేషన్ ఎస్సై గా కరుణాకర్ రెడ్డిని నియమించారు. గురువారం కరుణాకర్ రెడ్డి పోలిస్టేషన్ లో ఎస్సైగా విధుల్లో చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాశ్రేయస్సు కోసం శాంతిభద్రతల ప్రరిక్షణకు కృషి చేస్తానని అన్నారు. కొత్తగా విధుల్లో చేసిన ఎస్సైకి గౌరారం పోలీసు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

ర్యాగింగ్ చేయడం నేరం

- సీపీ.డాక్టర్ బి.అనురాధ

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



ర్యాగింగ్ చేయడం నేరమని, తోటి విద్యార్థులను ర్యాగింగ్ పేరుతో ఇబ్బందులకు గురి చేయొద్దని సీపీ. డాక్టర్ బి. అనురాధ అన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సీనియర్స్, జూనియర్స్ అనేది లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించాలని సూచించారు. ర్యాగింగ్ లాంటి కేసుల్లో ఇరుకుంటే వారి బంగారు భవిష్యత్తు కోల్పోతారని, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ చేస్తూ దోషులుగా నిలవద్దని కోరారు. ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100 కు తెలియజేసి పోలీసు సహాయం పొందవచ్చు సూచించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో అన్ని విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ అవగాహన సదస్సులు నిర్వహిం చాలని, యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను, సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు.

పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయి

పోలీస్ శాఖలో పదోన్నతులు మరింత బాధ్యతను పెంచుతాయని సీపీ డాక్టర్ బి. అనురాధ అన్నారు. గురువారం హెడ్ కానిస్టేబుల్ నుంచి ఏఎస్ఐగా పదోన్నతులు పొందిన ఇద్దరు సీపీని కలసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రమోషన్ పొందిన ఏఎస్ఐలను సీపీ అభినందించి, రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- చేర్యాల సీఐ ఎల్. శ్రీను

నవతెలంగాణ- కొమురవెల్లి



విద్యార్థులు కష్టపడి చదివి ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని చేర్యాల సీఐ ఎల్ శ్రీను అన్నారు. గురువారం కొమురవెల్లి జిల్లా పరిషత్ హై స్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధులను, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చనే అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి వివరించారు. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత బాగుంటుందని చెప్పారు. మహిళల భద్రత పోలీస్ డిపార్ట్మెంట్ ముఖ్య బాధ్యత అన్నారు. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వల్ల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని దృష్టిలో ఉంచుకొని చదువుపై శ్రద్ధ వహించాలన్నారు. మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేసిన అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి ఏఎస్ఐ రమణమూర్తి, ఇన్చార్జ్ హెడ్మాస్టర్ కే. తిరుపతిరెడ్డి, హుస్నాబాద్ షీటీమ్ బృందం సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్. తదితరులు పాల్గొన్నారు

జిల్లాలో ఎన్ఏబీహెచ్ గుర్తింపు లభించిన మొదటి ఆసుపత్రి సుశ్రుత

- గుర్తింపు రావడం సంతోషం వైద్యులు

నవతెలంగాణ-సిద్దిపేట



రోగి భద్రత, రోగి హక్కులు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ (ఎన్ఏబీహెచ్) నుంచి సుశ్రుత హాస్పిటల్‌కు గుర్తింపు రావడం చాలా సంతోషమని, జిల్లాలోని మొదటి ఆసుపత్రి అని ఐఎంఏ అధ్యక్షులు భాస్కర్ రావు, సీనియర్ వైద్యులు సురేందర్, చంద్రారెడ్డి, తిరుమల్ రెడ్డి, కృష్ణమూర్తి, స్వామిలు అన్నారు. గురువారం ఆస్పత్రిలో ఎన్ఏబీహెచ్ గుర్తింపు లభించిన లోగోను ఆస్పత్రి వైద్యులు డాక్టరు మురళీకృష్ణ, డాక్టర్ గౌతమ్ సుశ్రుత్‌లతో కలిసి సీనియర్ వైద్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ రోగి భద్రత, రోగి హక్కులు, ఇన్ఫెక్షన్ నియంత్రణ, ఔషధ నిర్వహణ, మెడికల్ రికార్డ్స్, నాణ్యత మెరుగుదల, సిబ్బంది, వారికి శిక్షణ, సౌకర్యాలు, సామగ్రి, అత్యవసర సంసిద్ధత, నిరంతర నాణ్యత మెరుగుదల అంశాలను ఢిల్లీ బృందం పరిశీలించి ఈ గుర్తింపుని ఇచ్చిందని తెలిపారు. సుశ్రుత హాస్పిటల్ 2001లో 10 పడకలతో స్థాపించబడి. నేడు 50 పడకల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌గా ఎదిగిందన్నారు. రోగులకు అందిస్తున్న సేవలను, వారికి కల్పిస్తున్న సౌకర్యాలను ఢిల్లీ బృందం పరిశీలించిందన్నారు. మంచి సేవలు అందిస్తున్నందుకు జిల్లాలోనే ఎన్ఏబీహెచ్ గుర్తింపు పొందిన మొదటి ఆసుపత్రిగా గుర్తించబడడం సంతోషంగా ఉందన్నారు. ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, ఆరోగ్య భద్రత, విద్యుత్ ఉద్యోగులకు, ఆర్టీసీ ఉద్యోగులకు, ఎంపానెల్డ్ ఇన్సూరెన్స్ కంపెనీలకు సేవలతో సహా వివిధ పథకాల క్రింద ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తామనీ తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది అంకితభావంతో కూడిన సేవలు, టీమ్ వర్క్, ఐఎంఏ సిద్దిపేట వైద్యుల సహకారంతో ఈ విజయం సాధ్యమైందన్నారు. ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు త్రివిక్రమ్, రవికాంత్, దామోదర్, దేవేందర్, శ్రీకాంత్, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ విజయ భాస్కర్, ఆస్పత్రికి సిబ్బంది బాబు తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు ఉత్తమ సేవలు అందించడమే లక్ష్యం

- సెంట్రల్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ కృష్ణమోహన్

నవతెలంగాణ- రాయపోల్



ఖాతాదారులకు ఉత్తమ సేవలందించడమే సెంట్రల్ బ్యాంక్ యొక్క లక్ష్యమని సెంట్రల్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ కృష్ణమోహన్ అన్నారు. గురువారం రాయపల్లి మండల కేంద్రంలో సెంట్రల్ బ్యాంకును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 38 సెంట్రల్ బ్యాంకులు ఉన్నాయని మరో మూడు కొత్త బ్యాంకులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సిబ్బంది పనితీరును గ్రామస్తులను ఖాతాదారులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి పాత భవనంలోని బ్యాంక్ కొనసాగుతుందని దీంతో ఖాతాదారులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని నూతన భవనానికి బ్యాంకు ద్వారా రుణం అందిస్తే కొత్తగా బ్యాంక్ నిర్మించేందుకు సిద్ధంగా ఉన్నామని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకురాగా నెల రోజులలో సెంట్రల్ బ్యాంక్ నూతన భవనం నిర్మాణం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే రీజినల్ పరిధిలో సుమారు 6 లక్షల మంది ఖాతాదారులు ఉన్నట్లు తెలిపారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందినవారు వాయిదాల పద్ధతిలో వెంటనే చెల్లిస్తే మరి కొంతమందికి నూతన రుణాలు ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నా రు. రైతుల రుణ మాఫీ ప్రక్రియ సెంట్రల్ బ్యాం కులో వేగం గా కొనసా గుతుందని గుర్తు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం తాము రైతు రుణమాఫీ చేస్తున్నారన్నారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా వివిధ రకాల కొత్త రుణాలను అందిస్తామని ఖాతాదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. వరంగల్ రీజినల్ పరిధిలోని రాయపోల్ సెంట్రల్ బ్యాంకులో ఖాతాదారుల సంఖ్య అధికంగా ఉందని, అందుకు అనుకూలంగా కొత్త భవనం నిర్మించి ఏటీఎం ఏర్పాటుతోపాటు సిబ్బందిని పెంచి బ్యాంకును మరింత అభివృద్ధి చేస్తామని, ఖాతాదారులకు, గ్రామస్తులకు హామీ ఇచ్చారు. రాయపోల్ సెంట్రల్ బ్యాంకు వచ్చిన వరంగల్ రీజినల్ మేనేజర్ కృష్ణమోహన్ ను రామారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంజరి హనుమంతు, ఖాతాదారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ చంద్రకాంత్ ఆజాద్, రాయపోల్ శాఖ మేనేజర్ సుమన్ బాగే,అసిస్టెంట్ మేనేజర్ విద్య, బ్యాంక్ క్యాషియర్ శ్రీకాంత్, ఏఎఫ్ఓ ఆర్య, సిబ్బంది రమేష్, యాదగిరి, ఖాతాదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థినికి జర్నలిస్టుల చేయూత

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



చదువుకోవాలన్న తపన ఉండి చదువుకునే అవకాశం లేని విద్యార్థినిని సిద్దిపేట అర్బన్ మండల జర్నలిస్టులతో పాటు సీనియర్ జర్నలిస్టులు సంజీవరెడ్డి, కత్తుల శ్రీనివాస్, రంగదాంపల్లి శ్రీనివాస్‌లు చేరదీసి విద్యార్థినికి ఆర్థిక సహాయం చేసి హాస్టల్‌కు, చదువుకు కావలసిన సామాగ్రిని గురువారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలానికి చెందిన ఐదవ తరగతి చదువుతున్న మహేశ్వరి అనే విద్యార్థినికి తల్లి చనిపోవడంతో ఇంట్లో పట్టించుకునే వారు లేకపోవడంతో ఒంటరి అయిపోయిందని తెలిపారు. చదువుకోవాలన్న తపన ఉండి అవకాశం లేకపోవడంతో విద్యార్థినిని చేరదీసినట్లు తెలిపారు. కావలసిన సామాగ్రిని ఇప్పించి జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఏన్సాన్పల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థిని చేర్పించినట్లు తెలిపారు. విద్యార్థినికి ఒక అన్నయ్య ఉండగా అతడు కూడా హాస్టల్లోనే ఉంటున్నాడు. తండ్రి ఉన్నప్పటికీ బాధ్యత రహితంగా వ్యవహరించడంతో అమ్మాయికి చదువుకోలేని స్థితి నెలకొందని తెలిపారు. జర్నలిస్టులుగా సామాజిక బాధ్యతతో ఉంటూనే విద్యార్థిని చేరదీసి చదివించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అర్బన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సతీష్, ఉపాధ్యక్షులు స్వామి గౌడ్, కార్యదర్శి అరుణ్ కుమార్, సహాయ కార్యదర్శి జైపాల్ రెడ్డి, గౌరవ సలహాదారు రమేష్, కోశాధికారి సంతోష్, ఆఫీస్ ఇంచార్జ్ శ్రీనివాస్, శ్రీకాంత్, మహేష్, కె శ్రీనివాస్, నరేష్, అంకుష్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇంద్రశేఖర్, సాయి, చందు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతతో సీజనల్ వ్యాధులు దూరం

- డాక్టర్ ప్రణయ్ రాజ్

నవతెలంగాణ-గజ్వేల్



వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, అది పాటించినట్లయితే సీజనల్ వ్యాధులు దూరంగా అవుతాయని డాక్టర్ ప్రణయ్ రాజు అన్నారు. గజ్వేల్ మండలం అక్కిదీపూర్ గ్రామంలో డాక్టర్ ప్రణయ్ రాజ్ ఆధ్వర్యంలో గ్రామంలో వివిధ రకాల పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేసినట్లు ఆయన చెప్పారు. నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో క్లోరినేషన్ చేశారు. ఆల్ఫా సైఫార్మెత్రిన్ ద్రావణంతో దోమల లార్వాలను అరికట్టుట కోసం దోమల మందు పిచికారి చేశామన్నారు. పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పరిశీలన చేశామన్నారు. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత సేఫ్ హ్యాండ్ వాష్, సీజనల్ వ్యాధులైన మలేరియా ఫైలేరియా, చికెన్ గునియా, కలరా, టైఫాయిడ్, డెంగ్యూ, గూర్చి గ్రామంలో ర్యాలీ, ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించమన్నారు. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత చేతులు కడుక్కోవడం పై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రణయ్ రాజు మాట్లాడుతూ మనము మరుగుదొడ్డికి పోయిన తర్వాత చేతులు శుభ్రంగా కడుకోవాలని అన్నం తినేముందు చేతులను శుభ్రంగా కడుకోవాలని, ప్రతిరోజు స్నానం చేసి ఉతికిన బట్టలు వేసుకోవాలని, ఇంటి ముందు ఇంటి పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, అప్పుడే మనమందరం ఆరోగ్యంగా ఉంటామని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోఅక్కిదిపూర్ జిల్లా పరిషత ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్. ఎంపీ హెచ్ఈవో సత్యనారాయణరెడ్డి విలేజ్ సెక్రటరీ కుమార స్వామి. స్థానిక ఏఎస్ఎం ప్రభావతి. ఆశ వర్కర్లు కళావతి, స్వరూప,ఉపాధ్యాయ బృందం విద్యార్థులు వైద్య సిబ్బంది రజిత. సుందరి. గ్రామపంచాయతీ సిబ్బంది మల్లయ్య స్వామి.పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పరిశుభ్రత పాటించాలి ఆరోగ్యంగా జీవించాలి

- సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ధనరాజ్

నవతెలంగాణ-సిద్దిపేట రూరల్



పరిశుభ్రత పాటించి ఆరోగ్యంగా జీవించాలని సిద్దిపేట జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ధనరాజ్ అన్నారు.

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని ఇర్కోడు ఆదర్శ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత - ఆరోగ్య శుభ్రతయే అని పిలుపుని చ్చారు. ప్రతి ఒక్కరు కూడా వ్యక్తిగత శుభ్రత పాటించాలని దాంతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలని అన్నారు. పాఠశాల పరిసరాలలో కానీ ఇంటి పరిసరాలలో కానీ నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, నీటి నిల్వలు ఉన్నట్లయితే దోమలు పెరిగే అవకాశం ఉన్నందువల్ల ఆ దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా టైఫాయిడ్ లాంటి జ్వరాలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి తరిమికొట్టాలంటే ఇంటి పరిసరలలో నీటిని నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఎపిడెమిలజిస్ట్ , ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ రాథోడ్ సోపాన్ గారు , వివిధ జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ రేవతి, ప్రత్యేక అధికారి వినోద్, ఎంపీడీవో మురళీధర్ శర్మ, ఎంపీఓ శ్రీనివాస్, పాఠశాల ప్రిన్సిపాల్ సామలేటి బుచ్చిబాబు, గ్రామస్తులు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుదాం



- డీఐఈఓ రవీందర్ రెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

విద్యారంగంలో సిద్దిపేటకు ఓ ప్రత్యేకత ఉందని, దానిని కొనసాగించేందుకు అందరం సమిష్టిగా కృషి చేసి విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుదామని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవీందర్ రెడ్డి అన్నారు. డీఐఈఓగా గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జీజేఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళింగ కృష్ణకుమార్, టీజీఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు కనక చంద్రం, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పరాంకుశం నాగేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి నంట శ్రీనివాస్ రెడ్డి తదితరులు రవీందర్ రెడ్డిని సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు శాయశక్తుల ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సురేందర్ రెడ్డి, కరీంనగర్ డీఐఈఓ జగన్మోహన్ రెడ్డి, సిరిసిల్ల డీఐఈఓ శ్రీనివాస్, ప్రిన్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కిషన్, బాలుర కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణరెడ్డి, జీజేఎల్ అధ్యక్షులు శ్రీనివాస్, బాధ్యులు అమరేందర్ రెడ్డి, టీజీఎల్ఏ జిల్లా అధ్యక్షులు గిరిరవి, ప్రధాన కార్యదర్శి దరిపల్లి నగేష్, కోశాధికారి దుబ్బాక రాజు, ఉపాధ్యక్షులు గంగాధర్, యాదగిరి, ఎస్సీ ఎస్టీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేర్యాల రవితో పాటు ఆయా కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

అపర భగీరథుడు కేసీఆర్



- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

నవతెలంగాణ-తొగుట

కరువు కాటకాలతో విలవిలలాడిన తెలంగాణ మాగాణిలో గోదావరి జలాలతో సస్యశ్యామలం చేయించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. మల్లన్నసాగర్ గోదావరి జలాల విడుదల సందర్భంగా పార్టీ శ్రేణులతో కలిసి ప్రాజెక్టు వద్ద గోదారమ్మకు పూలు, పసుపు కుంకుమలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్ల సమైఖ్యాంధ్ర పాలనలో గోదావరి జలాలు సముద్రం పాలయినా ఎవరూ పట్టించుకోలేదని, కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి వలం మూడున్నర ఏళ్లలో పూర్తి చేశారన్నారు. ప్రాజెక్టు నిర్మిస్తుంటే అడు గడుగునా అడ్డుకున్న వారే హారతులు పడు తున్నారన్నారు. మేడిగడ్డ మీద చిన్న లోపం ఏర్పడితే మొత్తం ప్రాజెక్టు అవినీతి మయమని దుష్ప్రచారం చేశారని, మల్లన్న సాగర్లో విడుదల అవుతున్న గోదావరి జలాలు చూసి సమాధానం చెప్పాలన్నారు. కేసీఆర్ హయాంలో వానాకాలంలో సైతం వాగు వంకలకు, చెరువు, కుంటలకు మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నీటిని వదలడం జరిగిందని, నీటి విడుదల చేయకపోవడంతో రైతులకు సాగునీటి సమస్య ఏర్పడిందన్నారు. గత ఏడాది మల్లన్న సాగర్లో 15 టీఎంసీల వరకు నీటిని నిల్వ చేశారని, ఈ ఏడాది కూడా సామర్థ్యం మేర నీటిని నిల్వ చేసి రైతులకు సకాలంలో అందించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ ఒత్తిడి మూలంగానే ప్రభుత్వం తలొగ్గి నీటిని విడుదల చేశారన్నారు. రైతులపై రాజకీయాలు చేయవద్దని, బేషజాలకు పోకుండా ప్రతి ఎకరాకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు చెరుకు లక్ష్మారెడ్డి, నాయకులు వెల్పుల స్వామి,తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్, పెన్నులు పంపిణీ

- వాసవి క్లబ్ సేవలు అభినందనీయం
- హెచ్ఎం కాశీనాథ్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలం అహ్మద్‌నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వనిత వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు, పెన్సిల్స్, పరీక్ష ప్యాడ్స్, అందజేశారు. అనంతరం అంగన్వాడీ విద్యార్థినీ విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్య శేఖర్ మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని వాసవి క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ అందజశారని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్, కానిస్టేబుల్ కనకరాజు, బాలరాజ్, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం కాశీనాథ్, టీచర్ అనిత, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి సిద్ధి నవీన్, వాసవి యూత్ ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి సంపత్, వాసవి క్లబ్ వనిత ప్రెసిడెంట్ మర్యాల అనిత, జనరల్ సెక్రెటరీ తేరాల పద్మ, పీఆర్ఓ జగ్గయ్య లత, కృష్ణ వేణి, వాసవి క్లబ్ సభ్యులు కాపర్తి సంతోష్, గంగ రమేష్, ఉమేష్, కైలాస ప్రశాంత్, సిద్ధి రామచంద్రం, నితీశ్, గంధే సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా బియ్యం తరలిస్తున్న లారీని పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలం ముస్త్యాల గ్రామ శివారులోని ఓ రైస్ మిల్లు నుంచి ఏపీ 24 టీటీ1119 నెంబరు గల లారీలో అక్రమంగా బియ్యం తరలిస్తున్నారని కొంతమంది వ్యక్తులు పోలీసులకు ఇచ్చిన సమాచారంతో గురువారం బియ్యం తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. లారీలో 29 టన్నుల బియ్యం ఉన్నట్లు, సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాంపూరు గ్రామంలోని శ్రీ నిది ఇండస్ట్రీస్ నుంచి హన్మకొండ జిల్లా కాజీపేట వరకు డెలివరి కోసం చలాన్‌లో అనుమతులు ఉండగా లారీ డ్రైవర్ మాత్రం చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో గతంలో పలు ఆరోపణల తో మూతపడిన ఓ రైస్ మిల్లు నుంచి లోడుచేసుకొని తీసుకొస్తున్నట్లు చెప్పడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. అక్రమంగా తరలిస్తున్న బియ్యం లారీని పోలీసులు పట్టుకున్నది వాస్తవమేనని, లారీలోని బియ్యం పై విచారణకు, తదుపరి చర్యలకు అనుమతి కోరుతూ సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ (పౌర సరఫరాలు)కు సమాచారం ఇచ్చినట్లు తహసీల్దార్ మహమ్మద్ సమీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు.

నవతెలంగాణ
6
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 09 ఆగస్టు 2024 | www.navatelangana.com

విజయడైరీపాల బిల్లులు రాక పాడి రైతుల అవస్థలు



నవతెలంగాణ - కొమురవెల్లి

విజయ డైరీ లో పాల బిల్లులు రాక రైతులు అవస్థలు ఎదుర్కొంటున్నారని వెంటనే పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలని బీజేపీ మండల అధ్యక్షులు బుర్గోజు నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పాడి రైతులతో కలిసి మండల కేంద్రంలోని పోలీస్ బొమ్మ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విజయ డైరీ లో 6 నెలలు గా పాల బిల్లులు రాక రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. లీటర్ కు నాలుగు రూపాయలు ప్రభుత్వం చెల్లించే బోనస్ డబ్బులు చెల్లించాలని, పశువులకు ఇన్సూరెన్స్ సౌకర్యం, పశువైద్యశాలల లో డాక్టర్లను అందుబాటులో ఉంచాలని, వెంటనే పెండింగ్ లో ఉన్న పాల బిల్లులను చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కనకరాజు, నాయకులు సనాధి కరుణాకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వాయనాడ్ బాధితులకు ఆర్థిక సహాయం



నవతెలంగాణ-సిద్దిపేట

ఇటీవల కురిసిన భారీ వర్షాలు, కొండ చర్యలు విరిగి పడటంతో కేరళ రాష్ట్రములోనీ వయనాడ్ పడమటి కనుమల ప్రాంతములో నివసిస్తున్న వందల కుటుంబాలు, తేయాకు కార్మికులు అసువులు బాసారనీ, మృతులకు నివాళి అర్పిస్తూ, బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని పంపించినట్లు సిద్దిపేటకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు జాన్ వెస్లీ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ తన తల్లిదండ్రులు కుపిరాల మల్లయ్య , ఎల్లవ్వల జ్ఞాపకార్థం వాయనాడ్‌లో బాధిత కుటుంబాలకు రూ. 50వేలు విరాళాన్ని కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు ఆన్ లైన్ విధానంలో చెల్లించినట్లు తెలిపారు.

ఐటీఐలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి అవకాశం

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాకలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో మిగిలి ఉన్న సీట్ల భర్తీకి ఈ నెల 12 వరకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ గదరాజు కనకయ్య గురువారం తెలిపారు. కొత్తగా పదో తరగతి పాసైన విద్యార్థులు, ఇదివరకే ఐటీఐలో దరఖాస్తులు చేసుకున్న వారికి తమ ట్రేడ్‌లను మార్పు చేసుకునేందుకు మూడో ఫేజ్‌లో ఈ నెల 12 వరకు అవకాశం కల్పించారన్నారు. ఎలక్ట్రీషన్ ట్రేడ్ లో -13, ఫిట్టర్ ట్రేడ్‌లో -17 సీట్లు ఖాళీగా ఉన్నాయని, ఆసక్తి కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు దుబ్బాకలోని ఐటీఐ కళాశాలను సంప్రదించాలన్నారు.

ఎంపీడీఓకు గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్మానం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం ఖానాపూర్ గ్రామానికి నూతనంగా వచ్చిన ఎంపీడీఓ బి.లక్ష్మ ప్పను గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. అలాగే గ్రామంలో శ్రమదానం నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి విజయ్, గ్రామ నాయకులు గుండెల్లి మల్లయ్య, బల్ల మల్లేశం, శనిగరం రాజు, ఘనపురం పర్శరాములు, పెంబర్తి అనిల్ యాదవ్, బుద్ధి వెంకటేశ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ పట్టణం చెందిన తాటిపాముల తిరుపతి అనారోగ్యంతో చనిపోవడంతో లైన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో చైర్మెన్ మల్లేశం, గోలి సంతోష్ ఆధ్వర్యంలో రూ.3 వేలు ఆర్థిక సాయం అందించారు. అదేవిధంగా టీవైఆర్ ఫౌండేషన్ చైర్మెన్ టి.రాజు రూ.5 వేలు అందించారు. అంతేకాకుండా టి .లక్ష్మణ్ ట్రస్ట్ నుంచి రూ.2 వేలు, పద్మశాలి యూత్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ మరో రూ.2 వేలు ఆర్థిక సాయం అందించారు. బాధిత కుటుంబానికి అండగా నిలబడుతున్నారు. కనీసం ఉండేందుకు ఇల్లు కూడా లేదని కుటుంబ సభ్యులు కన్నీళ్లు పెట్టుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కోసం గత పదేళ్లుగా తిరుగుతున్నట్లు బాధిత కుటుంబాలు పేర్కొన్నారు.

తిరుపతి రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కేబీఆర్



నవతెలంగాణ -ములుగు

సిద్దిపేట జిల్లా ములుగు మండలం క్షీరసాగర్ గ్రామానికి చెందిన కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొన్యాల బాల్ రెడ్డి, గురువారం సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతిరెడ్డి జన్మదినం సందర్భంగా ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు

సహాయ మంత్రిని కలిసిన బీజేపీ నాయకులు



నవతెలంగాణ-అక్కన్నపేట

ఢిల్లీలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను గురువారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో అక్కన్నపేట మండల నాయకులు కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో కొత్తపెల్లి నుంచి జనగాం వరకు నాలుగు లైన్ల రహదారికి నిధులు మంజూరు చేయలని కోరారు. అలాగే గౌరవెల్లి భూ నిర్వాసితులపై గత ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులను తొలగించాలన్నారు. గ్రామాలలో సర్పంచ్‌లు, బిల్స్ రాక మనోవేదనకు గురవుతున్నారని వెంటనే బిల్స్ మంజూరు చేయాలన్నారు. అక్కన్నపేట బీజేపీ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, కట్కూరు తాజా మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, నాగరాజు, తదితరులు, పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ



నవ తెలంగాణ-కొండపాక

కొండపాక మండలం రవీంద్ర నగర్ గ్రామానికి చెందిన కొంచెం అఖిల్ రోడ్డు ప్రమాదానికి గురి కాగా చికిత్స పొందాడు. సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు చేసుకోగా ఆయనకు రూ.49500 చెక్కు మంజూరు అయింది. అఖిల్ తల్లి ఎల్లవ్వకు ఆ చెక్కును గురువారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు విజయ్ కుమార్ అందజేశాడు

బాధిత కుటుంబాలను ఆదుకుంటాం



నవతెలంగాణ-గజ్వేల్

బాధిత కుటుంబాలను ఆదుకుంటామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని పదో వార్డులో పద్మశాలి సామాజిక వర్గం చెందిన తాటిపాముల తిరుపతి అనారోగ్యంతో చనిపోతే ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబం గుండె ధైర్యంతో ఉండాలని ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో దరఖాస్తు ఉన్నందున ఇల్లు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పేదలను ప్రభుత్వం ఆదుకుందని గుర్తు చేశారు. స్థానిక కౌన్సిలర్ రహీముద్దీ మాట్లాడుతూ తిరుపతి కుటుంబాని ఆదుకోవలసిన బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బలరాం, శ్రీధర్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి









నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ రెండో వార్డ్ కౌన్సిలర్ బోజు రమాదేవి రవీందర్ అన్నారు. గురువారం పట్టణంలోని రెండో వార్డులో ఇంటింటికి తిరుగుతూ నీరు నిలువ ఉన్న గోళాలను శుభ్రం చేశారు. వార్డులో తిరుగుతూ దగ్గు జ్వరం మలేరియా ఇతర ఏ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోగాల బారిన పడకుండా వైద్యాధికారుల సలహాలు సూచనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ జే శంకర్, అరవింద్, ఆర్పీ శ్రీలత ,ఆశ కార్యకర్త జాల వాని, మున్సిపల్ సిబ్బంది, పాల్గొన్నారు .

నవ తెలంగాణ-సిద్దిపేట

వీధి కుక్కలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ వార్డు ప్రజలకు సూచించారు. స్వచ్ఛదనం-పచ్చదనం నాల్గవ(4వ)రోజు కార్యక్రమంలో భాగంగా వార్డులో ఇంటింటికి తిరుగుతూ వీధి కుక్కల గురించి తెలియపరుస్తూ, జాగ్రత్తగా ఉండమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు జ్యోతి, చంద్రకళ, ఏ ఎన్ ఎం శహీన్ సుల్తానా, ఆషా వర్కర్ లక్ష్మీ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం మాల్చేరుతండా గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బానోతు రవీందర్ నాయక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం సీజన్‌లో తప్పనిసరిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దీనివల్ల దోమల బెడద తగ్గి ఆరోగ్యంగా జీవిస్తారని తెలియజేశారు. అలాగే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అనూష, బానోతు మల్లేష్, ఇళ్ల గోపాల్ రమేష్, మున్నా, శ్రీనివాస్, రమేష్, వస్రం కమల, ఆశ కార్యకర్త నిర్మల, కవిత, తదితరులు, పాల్గొన్నారు.

నవతెలంగాణ- హుస్నాబాద్ రూరల్

విద్యార్థులు ప్రతిరోజు వ్యక్తిగత పరిశుభ్రత తప్పకుండా పాటించాలని హుస్నాబాద్ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి అన్నారు గురువారం హుస్నాబాద్ మండలంలోని నాగారం గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని వార్డులలో నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్, క్లోరినేషన్ చేశారు. ఆల్ఫా సైఫార్మెట్రిన్ ద్రావణంతో దోమల లార్వాలను అరికట్టుట కోసం దోమల మందు పిచికారి చేపట్టారు. పాఠశాలలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగు చికెన్ గునియా పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పంచాయతీ సెక్రెటరీ రాజమణి, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి, ఏఎన్ఎం పద్మ ,ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుకోవాలని పంచాయతీ కార్యదర్శి నర్సింగరావు కోరారు. గురువారం మండలంలోని తుక్కాపూర్ గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం, దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో బ్లీచింగ్ పౌడర్, మురుగు నీటిలో ఆయిల్ పిచికారి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనిత, కారోబార్ ఉళ్ళెంగల యాదగిరి, ఆశా కార్యకర్త చిక్కుడు స్వరూప, అంగన్వాడీ టీచర్ గజ్జల రేఖ, ఫీల్డ్ అసిస్టెంట్ దూలం యాదగిరి గౌడ్, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ -నంగునూరు

అవగాహనతోనే సీజనల్ వ్యాధులను దూరం చేయొచ్చని పల్లె దవాఖాన డాక్టర్.శివ కిషోర్ రెడ్డి అన్నారు.గురువారం నంగునూరు మండలం రాజగోపాలపేట పరిది లోని నర్మెట ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. దోమల వల్ల వచ్చే వ్యాధుల పై పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు.దోమల వల్ల డెంగ్యూ మలేరియా, చికెన్ గున్యలాంటి వ్యాధి సోకె ప్రమాదం ఉందన్నారు. జ్వరాలతో బాధపడుతున్న వారికి రక్త పూతలు తీసి పరీక్షలు నిమిత్తం ల్యాబ్ పంపించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లింగం గౌడ్, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-చేర్యాల

ఆరోగ్యకరమైన జీవితానికి వ్యక్తిగత శుభ్రత అవసరమని సీహెచ్‌సీ విజయ కుమారి తెలిపారు. స్వచ్ఛదనం-పచ్చదనంలో కార్యక్రమంలో భాగంగా గురువారం చేర్యాల పట్టణ కేంద్రంలోని గాయత్రి పాఠశాల విద్యార్థులకు ఐసీడీఎస్, వైద్య శాఖల ఆధ్వర్యంలో పరిశుభ్రత, స్వచ్ఛత పై అవగాహన కల్పించారు. పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని వీధుల్లో ఉన్న నీళ్ల ట్యాంకర్‌ల చుట్టూ నీరు నిలవ్వకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. అంగన్వాడీ టీచర్ తాటిపాముల కృష్ణవేణి మాట్లాడుతూ స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో దోమల నివారణ గూర్చి వివరించారు. తమ ఇళ్ల చుట్టూ చెత్త వేయకుండా డస్ట్ బిన్‌లో వేసి చెత్త బండి రాగానే అందులో వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి. అక్బర్ అలీ, వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, కవిత, స్వప్న ,ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని గురువారం కార్యదర్శి నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎల్పీఓ కే వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. వడ్డెర కాలనీల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. నీరు నిల్వ ఉన్న ప్రదేశంలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగిందని అన్నారు. ఫీవర్ సర్వే చేయాలని, వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్‌పీ విజయ, ఏఎన్ఎం సారమ్మ, ఆశా వర్కర్స్, సీపీ జ్యోతి, ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు, గ్రామ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంటే డెంగ్యూ దోమలు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చని మండల వైద్యాధికారి రాధా కిషన్ సూచించారు. గురువారం మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, మండల వైద్యాధికారి రాధా కిషన్, ఎంపీ ఓ చందనలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం లో అందరు భాగస్వాములు కావాలని కోరారు. సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చేతులను ఎప్పటికప్పుడు శుభ్రంగా చేసుకోవాలని అన్నారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంటే డెంగ్యూ దోమలు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని, నాటిన మొక్కలను పెరిగే వరకు సంరక్షించాలన్నారు. అలాగే తడి పొడి చెత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఎంపీడీవో, వైద్యాధికారి, ఎంపిఓలను శాలువాతో సన్మానించారు.

నవ తెలంగాణ-సిద్దిపేట

స్వచ్ఛదనం- పచ్చదనం నాల్గవరోజు కార్యక్రమంలో భాగంగా ఈరోజు సిద్దిపేట పట్టణ 6వ,9వ,26వ,27వ వార్డులలో చేపట్టిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు మురుగునీటి కాలువల్లో ఆయిల్ బాల్స్ ను వేశారు. గురువారం మున్సిపల్ ఇంచార్జి కమిషనర్ ప్రేరణ, మున్సిపల్ వైస్ చైర్మెన్ జంగిటి కనకరాజు, స్థానిక వార్డు కౌన్సిలర్లు వడ్లకొండ సాయికుమార్, కెమ్మసారం ప్రవీణ్, సద్దినాగరాజు రెడ్డి, పసకుల సతీష్‌తో కలిసి చైర్ పర్సన్ వివిధ వార్డులలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ పరిశుభ్రతకు మున్సిపల్ సిబ్బందికి పట్టణ ప్రజలు సహకరించాలన్నారు. దోమల నివారణకు ప్రజలు తమ ఇంటి చుట్టూ నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అనంతరం పట్టణ 6వ వార్డులోని ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ కడవేరుగు రాజనర్సు, కౌన్సిలర్ విటోభ, బంధారం రాజు, బీఆర్ఎస్ నాయకులు కిట్టు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-జగదేవపూర్

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం డీఎల్ పీఓ లత, వైద్యులు సత్యప్రకాష్‌ల ఆధ్వర్యంలో జగదేవపూర్ గ్రామంలో వివిధ రకాల పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ విసిరి వేశారు. నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో క్లోరినేషన్ చేయడంతో పాటు ఆల్ఫా సైఫార్మెట్రిన్ ద్రావణంతో దోమల లార్వాలను అరికట్టుట కోసం దోమల మందు పిచికారి చేశారు. కస్తూరిబా పాఠశాల విద్యార్థులకు కమ్యూనిటీ లో ఉన్న వారికి వ్యక్తిగత పరిశుభ్రత సేఫ్ హ్యాండ్ వాష్, సీజనల్ వ్యాధులైన మలేరియా డెంగు చికెన్ గునియా గూర్చి విద్యార్థుల కు వివరించారు. ఈ కార్యక్రమంలో సిఏచ్ఓ, హెల్త్ అసిస్టెంట్ జితెందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ ఈఓ విష్ణు , కస్తూరిబా పాటశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమా మహేశ్వరి, ఉపాధ్యాయ బృందం, ఆశా కార్యకర్తలు స్వరూప, నిర్మల , కవిత, గ్రామ పంచాయతీ సిబ్బంది మారెడ్డి, బాలయ్య వీఓఏలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

ప్రతి వార్డులో మురికి కాలువ శుద్ధి నిర్వహిస్తున్నమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మెన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. గురువారం నాలుగవ రోజు మున్సిపల్ పరిధిలోని 8వ వార్డు ఎంపీడీవో కార్యాలయం వద్ద నిలిచిన మురికినీరును బ్లీచింగ్ పౌడర్ తదితర పిచ్చికారి చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని 20వార్డులో స్వచ్ఛదనం-పచ్చదనం విజయవంతంగా కొనసాగుతుందని చెప్పారు. మున్సిపాలిటీ పరిధిలోని 18వ, 20వ, 08వ, 13వ, 02వ, 04వ వార్డులలో స్ట్రీమ్ వాటర్ డ్రెయిన్ క్లీనింగ్ చేయడం, రోడ్లపై నీటి నిల్వ ప్రాంతాలలో నీటిని చెప్పారు. ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయుట, బ్లీచింగ్ చల్లడం నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలను సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో దోమల స్ప్రే, ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైస్ చైర్మెన్ జక్కి ఉద్దీన్, స్థానిక కౌన్సిలర్స్ గోపాల్ రెడ్డి, షహనాజ్ సమీర్, పంబాల అర్చన శివ కుమార్, బాలమణి శ్రీనివాస్, మార్కెట్ సెక్రటరీ జాన్ వేస్లీ ఏ ఏ శ్రీధర్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ రవీందర్, మార్కెట్ సెక్రటరీ జాన్ వేస్లీ, వార్డ్ అధ్యక్షులు, నాయకులు, వార్డు ప్రజలు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, ఆశవర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.











న్యూ టెక్నాలజీ తో 15 సెల్ ఫోన్లు స్వాధీనం



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

పోగొట్టుకున్న సెల్ ఫోన్లను న్యూ టెక్నాలజీ తో బాధితులకు తిరిగి అప్పగించామని గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి అన్నారు. గురువారం 15 సెల్ ఫోన్లను న్యూ టెక్నాలజీ తో స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ఈసీఐఆర్ టెక్నాలజీతో సహాయంతో 15 ఫోన్స్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు అందజేసమన్నారు. గత కొన్ని రోజుల నుండి గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోన్లు పోగొట్టుకున్న బాధితులు పోలీస్ స్టేషన్ కు వచ్చి పిర్యాదు చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన వెబ్ సైట్ లో ఫోన్ యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేయడం జరిగిందన్నారు.ఈసీఐఆర్ టెక్నాలజీతో ఫోన్లను స్వాధీనం చేసుకుని సంబంధిత బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కేసును సీఐ సైదా అదనపు సీఐ ముత్యంరెడ్డి ఇద్దరు చాకచక్యంగా వ్యవహరించి ఫోన్ లను స్వాధీనం చేసుకోవడంజరిగిందన్నారు.ఎవరైన ఫోన్ పోగొట్టుకుంటే గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చన్నారు.వెంటనే కోల్పోయిన ఫోన్ తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఎవరన్నా గుర్తు తెలియని వ్యక్తులు సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం



నవతెలంగాణ -మర్కుక్

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో బాగంగా వ్యాస రచన పోటీలను విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాతూరు మాజీ సర్పంచ్ ఉప్పరి అరుణ నర్సింలు వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మర్కుక్ ఎంపీడీవో అఫ్జలుద్దీన్‌తో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దయాకర్, శ్యామల,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లలిత,వివోఏ కృష్ణ మూర్తి, విద్యార్థులు, తదితరులున్నారు.

జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సాయి రామా దేవి



నవ తెలంగాణ - సిద్దిపేట : సిద్దిపేట జిల్లా కోర్టు ఆవరణలో సెప్టెంబర్ 14న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కారానికి సహకరించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ కె. సాయి రామా దేవి అన్నారు. గురువారం కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకొని పోలీసు, ఎక్సైజ్, రెవిన్యూ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజిపడదగు క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులు, ఎన్ఐ ఆక్ట్ కేసులలో కక్షిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రాజీ మార్గం ద్వారా వారి కేసులను పరిష్కరించుకునేల కృషి చేయాలన్నారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ ఎస్. స్వాతి రెడ్డి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి మిలింద్ కంబ్లె, డిస్ట్రిక్ రెవెన్యూ ఆఫీసర్ నాగ చైతన్య, అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ మధు, పురుషోత్తం రెడ్డి, సతీష్, సర్కిల్ ఇన్స్పెక్టర్స్, సబ్- ఇన్స్పెక్టర్స్, కోర్టు కానిస్టేబుల్స్, న్యాయసేవ సిబ్బంది ఎల్. మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ప్రథమ వార్షికోత్సవం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో విశిష్ట మహిమాన్వితమైన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం, గురువారం రెండు రోజులు పూజ కార్యక్రమలు సాయి భార్గవ శర్మ ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహించారు. బుధవారం 30 కిలోల తేనెతో స్వామి వారికి అభిషేకం, హోమము, పంచామృతలతో నిర్వహించారు. గురువారం లక్ష తమాలాకులతో అభిషేకం, హోమ గుండం పూర్ణాహుతి, సుందరఖండ పారాయణము, అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమలు నిర్వహించారు. ఈ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ మాదాసు అన్నపూర్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షలు బాగా కురిసి సమృద్ధిగా పంటలు కూరువలని, ప్రజలు సంతోషంగా ఉండాలని కాంక్షిస్తూన్నట్లు తెలిపారు. కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేష్ గౌడ్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు..

విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలి



నవతెలంగాణ-న్యాల్‌కల్

వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు విద్యార్థులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శంశోల్లాపూర్ హెచ్ఎం విజయ కుమారి అన్నారు. గురువారం శంశోల్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత గురించి తెలియజేశారు. పాఠశాల చైర్మన్ శ్రీదేవి వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి ఆశ్వినితో కలిసి హెచ్ఎం విజయ కుమారి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత, విద్యార్థులు ఉన్నారు

జిన్నారం కానిస్టేబుల్‌కు ప్రమోషన్



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న కిషోర్ కుమార్‌కు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ లభించింది. పదోన్నతి పొందిన కిషోర్ కుమార్‌ను జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధీర్ కుమార్ అభినందించారు.

నేడు సెట్విన్ చైర్మన్‌గా గిరిధర్ రెడ్డి ప్రమాణం

నవతెలంగాణ జహీరాబాద్

సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్ గిరిధర్ రెడ్డి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ భవనంలో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్‌గా గిరిధర్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమానికి జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు,మాజీ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, అభిమానులు మరియు యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

పేటలో ఘనంగా ఎంపీ సురేష్ శెట్కర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం పెద్ద శంకరంపేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యకర్తలు కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. అనంతరం పేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రేడ్ పంపిణీ చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధు నాయకులు సురేందర్ రెడ్డి ఆర్ ఎన్ సంతోష్ కుమార్ వేణుగోపాల్ గౌడ్ జనార్ధన్ గంగారెడ్డి మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు దుర్గాభవాని రేఖ కుంట్ల రాములు భాను గౌడ్, జహంగీర్ వసీం, పున్నయ్య, లక్ష్మణ్, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



నవతెలంగాణ-మనూర్

మండల కేంద్రంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ జన్మదిన సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవచారి, మండలం కాంగ్రెస్ అధ్యక్షులు సుభాష్ పటేల్ ఆధ్వర్యంలో గురువారం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బైండ్ల నారాయణ, మాజీ సర్పంచ్ సంజీవులు పాల్గొన్నారు.

ఘనంగా రాజ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఐడిఎ బొల్లారం

బొల్లారం ఆత్మ బంధువు, యువ నాయకుడు తూపల్లి రాజ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని పార్టీల నాయకులు, అభిమానులు, స్నేహితులు బాణా సంచా కాల్చుతు, కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సత్కరించారు.

రాచన్న స్వామి ఆలయంలో బిల్వార్చన

నవతెలంగాణ-కోహీర్ : మండలంలోని బడంపేట గ్రామంలో గురువారం శ్రావణ మాసం ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి ప్రాతః కాల రుద్రాభిషేకం అమ్మ వారికి కుంకుమార్చన నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసిన బిల్వార్చన కుంకుమార్చన నిర్వహించారు. స్వామి వారికి మహా మంగళ హారతి చేపట్టారు.

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు కృషి చేయాలి

- **బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ కోవూరి సత్యనారాయణ గౌడ్**



నవ తెలంగాణ-సదాశివపేట

ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో బీసీవై పార్టీ నేతలు ఓ.ఎస్.డిని కలిసి స్వాతంత్ర సమరయోధుల ఆశయాలను నెరవేర్చేందుకు రూ.108 కోట్ల నిధులను మంజూరు చేయాలని కోరారు. వినతి పత్రాన్ని అందజేసిన వారిలో బీసీవై పార్టీ సంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్, ఉమ్మడి మెదక్ జిల్లా టిఎంఆర్పిఎస్ అధ్యక్షులు కొలుపుల రత్నయ్య, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ పార్లమెంట్ కాంటెస్టెంట్ ఎంపీ సాయ గౌడ్‌లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు, స్వాతంత్ర ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన వారి కళలను ఆశయాలను నెరవేర్చేందుకు ఫ్రీడమ్ ఫైటర్ కోవూరి మొగలయ్య గౌడ్ మెమోరియల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో దేశభక్తి భావాన్ని పెంపొందించే దిశగా ముందుకు సాగుతామన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. స్వాతంత్ర సమరయోధులను అవమానపరుస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు సమావేశం



నవతెలంగాణ-తూప్రాన్

తూప్రాన్ మండలంలోని ప్రాథమిక పాఠశాల ఎంపీయుపిఎస్ కిష్టాపూర్ పాఠశాల ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిన వారికి గురువారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కొన్ని సంవత్సరాల నుంచి పనిచేసిన ఉపాధ్యాయుడు పట్లూరి లక్ష్మణ్ తూప్రాన్‌కు బదిలీపై వెళ్లినందున కిష్టాపూర్ యుపిఎస్ పాఠశాలలో తాజా మాజీ ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ పోచయ్య పాఠశాల చైర్ పర్సన్ సరిత, గ్రామ సెక్రెటరీ మహేందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ, గ్రామస్తులు విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు పట్లూరు లక్ష్మణ్ ఘనంగా శాలువాలతో, పూల బొకేతో సత్కరించారు. పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. ఎంపీటీసీ సంతోష్ రెడ్డి, తాజా మాజీ సర్పంచ్ పోచయ్య ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా కిష్టాపూర్ పాఠశాల నందు విధులు నిర్వహించి విద్యార్థులకు చక్కటి విద్యార్థులు నేర్పి పాఠశాలలో దాతల సహకారంతో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వివిధ రెసిడెన్షియల్ పాఠశాలకు ఎంపిక చేసి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్ది వెళ్తున్నందుకు చాలా బాధగా ఉందన్నారు. బదిలీపై వెళ్లిన పట్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థుల నైతిక అభివృద్ధి పాఠశాలలో మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా పనిచేసే తల్లిదండ్రులకు పిల్లల చదువు భారం కాకుండా చూశామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం వెంకటేష్, శ్రీశైలం గౌడ్, దాసు అజయ్, పాఠశాల ఉపాధ్యాయులు నర్సింలు, మాలతి, విజయ, గ్రామస్తులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు


ఆత్మీయ వీడ్కోలు స్వాగత సన్మాన సమావేశం



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామంలోని హరిజనవాడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రధానోపాధ్యాయులు ఎల్లం మాజీ ఎంపీపీ సిద్ధరాములు మాట్లాడుతూ పనిచేస్తున్న ఉపాధ్యాయులు సంధ్య, బాల కిషన్ బదిలీపై వేరే పాఠశాలకు వెళుతున్నందున, మన పాఠశాలకు నూతనంగా విచ్చేసిన ఉపాధ్యాయులకు శ్రీనివాస్, రాజశేఖర్, జాకియాబేగం స్వాగత వీడ్కోలు పలుకుతూ నస్కల్ పాఠశాలలో గత 12 సంవత్సరాలుగా పిల్లలకు విద్యాబోధన చేసి మంచి ఉన్నత స్థాయి పిల్లలుగా తీర్చి దిద్దిన ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడం బాధాకరమన్నారు. ఏ పాఠశాలలో ఉన్న అక్కడ ఉన్న పిల్లలందరికీ మంచి విద్యా బుద్ధులు నేర్పి ఉన్నత స్థాయి శిఖరాలకు ఎదిగే విధంగా తయారు చేయాలని ఉపాధ్యాయులను కొనియాడారు. మా పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు ప్రజలతో పిల్లలతో పిల్లల తల్లిదండ్రులకు మంచి ప్రేమానురాగాలు పంచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ హేమలత, సుమలత ,అంగన్వాడి టీచర్లు పద్మ , మంజుల , సంజీవ్, కొమ్మాట రాజ్యం, బైండ్లప్రభాకర్, పిట్ల మహేష్ వివోఏ రేణుక, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

చెరుకులో యంత్ర పరికరాల వాడకంపై శిక్షణ



నవతెలంగాణ -న్యాల్‌కల్

బసంతపూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రంలో గురువారం ఎన్ఎస్-ఎల్ కృష్ణవేణి చక్కెర కర్మాగారం మేనేజ్మెంట్ ట్రైనింగ్ ఐదు రోజులపాటు చెరుకు పంట శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. చెరుకు పంట ఉత్పత్తి చీడ పీడల యజమాన్య పద్ధతుల గురించి శాస్త్రవేత్త డాక్టర్ తబస్సు ఫాతిమ (కీటక శాస్త్రం), విజయలక్ష్మి (అగోనమి) , శిక్షణ వారికి తెలియజేశారు. ఐదవ రోజులో క్షేత్ర పర్యటన నిర్వహించారు. యంత్ర పరికరాలు వాడకం, చీడపీడల నిర్మూల పద్ధతులు, వ్యవసాయ పరిశోధన స్థాయిలో ప్రదర్శన ఉన్న పలు రకాలైన చెరుకు పంటలను గురించి ఎన్ఎస్ఎల్ కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ రామ్మోహన్రావు ముగింపు వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొని చెరుకు పంట ఉత్పత్తిపై ట్రైనింగ్ శిక్షణలో పలు అధ్యయనాలు చెప్పారు ఈ శిక్షణ రైతుకు ఎంతో ఉపయోగపడుతుంది తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు ఇచ్చే పరిజ్ఞానాలు వచ్చాయన్నారు బసంతపూర్ వ్యవసాయ పరిశోధన కేంద్రం చెరుకు శాస్త్రవేత్త డాక్టర్ విజయకుమార్ , ట్రైనింగ్ శిక్షణ తదితరులు పాల్గొన్నారు .

అబ్లాపూర్ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

- **మండల అధ్యక్షుని చేత నియామక పత్రాలు అందజేత**



నవతెలంగాణ-పాపన్నపేట

మండల పరిధిలోని అబ్లాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. అధ్యక్షులుగా ముమ్మని సురేష్, ఉపాధ్యక్షులుగా ముమ్మని ఆగమయ్య, ప్రధాన కార్యదర్శిగా రాజబోయిన కుమార్, కార్యదర్శిగా ముమ్మని సాయిలు, క్యాషియర్‌గా ముమ్మని శ్రీశైలం లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గానికి పాపన్నపేట మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్ గురువారం నియామక పత్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సంఘం బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బుడిమె సత్యనారాయణ ముదిరాజ్, యువజన సంఘం మండల అధ్యక్షుడు కిరణ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి వెంకటేశం ముదిరాజ్, అబ్లాపూర్ గ్రామ ముదిరాజ్ నాయకులు దుర్గేష్ ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

అభిమానాన్ని చాటుకున్న వికలాంగుడు నర్సింలు



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని కాసింపూర్ గ్రామానికి చెందిన వికలాంగుల సంఘం నాయకులు నర్సింలు ఎమ్మెల్యే మాణిక్‌రావుకు పూలమాల, శాలువతో సన్మానించి తన అభిమానాన్ని చాటుకున్నారు. గురువారం గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో వైద్యశాలలో చేరి చికిత్స పొంది జహీరాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్ రావుకు వికలాంగుల సంఘం నాయకులు నర్సింలు శాలువా పూలమాలతో సన్మానించి ఎమ్మెల్యే యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దీంతో ఎమ్మెల్యే మాణిక్ రావు తన కుర్చీ పై నుంచి లేచి పక్కన సోఫా కుర్చీపై నరసింహులను కూర్చోబెట్టి ఆయనతో పాటు కూర్చొని ఆయన ఆశీర్వాదాన్ని స్వీకరించారు. దీంతో అక్కడున్న వాళ్ళు చప్పట్లతో ఆనంద వ్యక్తం చేశారు.

ఘట్టమ్మ దేవతా స్థిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం

- **మెదక్ మాజీ ఎమ్మెల్యే**



నవతెలంగాణ-మెదక్ టౌన్

గురువారం మెదక్ పట్టణంలో కొలిగడ్డ వీధిలో శ్రీశ్రీశ్రీ మాత ఘట్టమ్మ దేవతా స్థిర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు దేశాయిపేట లింగమూర్తి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కోలిగడ్డ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చింతకుంట లచ్చయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు ఇప్ప కిషన్, నాగులు, దుర్గాపతి, శివరాజు, రాంకిషన్, మల్లేశం, కిషన్, అంజయ్య, కుమార్, అరుణ్‌లు పద్మ దేవేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి మామిళ్ల ఆంజనేయులు ఆర్కే శ్రీనివాస్, జయరాజ్, మాజీ కౌన్సిలర్ రబ్బి దివాకర్, నాయకులు ప్రభు రెడ్డి, లింగారెడ్డి, గోపాల్, చంద్రశేఖర్, మోచి కిషన్, అంజా గౌడ్ కిష్టయ్య, మోహన్ నవీన్, మల్లేశం, చందు పాషా తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

నవతెలంగాణ జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో గురువారం పరిశుభ్రత కార్యక్రమం నేపథ్యంలో ముందస్తుగా దోమల నివారణ కోసం జిన్నారం గ్రామపంచాయతీ బృందం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించింది. జిన్నారం గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మీ కాంత్ రెడ్డి నేతృత్వంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాలు జరుగుతున్నాయి.ఈ క్రమంలోనే దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు స్థానికులు తెలిపారు...

